


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 26 జూన్ 2021 సంపుటి : 02 సంచిక :336 పేజీలు : 4 వెల : రూ 3-00


# కోవిడ్ నివారణ చర్యలపై సీఎం జగన్ సమీక్ష

## జాతీయ సగటు కంటే అధికంగా రికవరీ రేటు: సీఎం జగన్



తాడేపల్లి: రాష్ట్రంలో కోవిడ్ యాక్టివ్ కేసులు 50 వేల దిగువకు తగ్గాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పాజిటివిటీ రేటు 5.23 శాతంగా ఉందన్నారు. కోవిడ్ నియంత్రణ, నివారణ వ్యాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిడ్ నియంత్రణ, నివారణ చర్యలపై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలు అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. 6 జిల్లాల్లో (కడప, గుంటూరు, నెల్లూరు, విజయనగరం, విశాఖపట్నం, కర్నూలు) 5 శాతం కంటే తక్కువ పాజిటివిటీ రేటు ఉందని తెలిపారు. జాతీయ సగటు కంటే అధికంగా రాష్ట్రంలో రికవరీ రేటు ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రికవరీ రేటు సగటు 96.59శాతం, ఏపీలో 96.67శాతంగా ఉందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆక్యుపై అయిన పడకల్లో 76.51 శాతం పడకల్లో రోగులకు ఆరోగ్య శ్రీ కింద చికిత్స అందిస్తున్నామని తెలిపారు. 104కు గణనీయంగా కాల్స్ తగ్గాయని, జూన్ 25న కేవలం 1021 కాల్స్ వచ్చాయని తెలిపారు. ప్రభుత్వాస్పత్రుల్లో మందులు జీఎమ్‌పీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలతో ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు తెలిపారు. అలాగే ఈఎస్ఐ ఆస్పత్రుల్లోకూడా జీఎంపీ మరియు డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఉండాలన్నారు. ఆస్పత్రుల్లో శానిటేషన్, రోగులకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని, నిరంతరం మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి భవనాల నిర్వహణ, వైద్య పరికరాల నిర్వహణపై ప్రత్యేక ఎస్ఓపీలను తయారు చేయారు చేయాలని తెలిపారు. మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, రోగులకు ఆహారంపై పర్యవేక్షణ ఉండాలన్నారు. అలాగే వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది హాజరుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. దీని కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని పేర్కొన్నారు. హెల్త్‌హబ్స్‌తో ఆరోగ్యరంగం బలోపేతంఆస్పత్రుల్లో శానిటేషన్, పేషెంట్లకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆస్పత్రుల భవనాలు, వైద్య పరికరాల నిర్వహణపై ఎస్ఓపీలు తయారు చేయాలన్నారు.రాష్ట్రంలో బ్లాక్ ఫంగస్ కేసులు 3148 ఉండగా.. 1095 మందికి సర్జరీలు చేశారని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. బ్లాక్ ఫంగస్‌తో 237 మరణించగా.. 1398 మంది డిశ్చార్జి అయ్యారు. మిగిలిన వారికి కొనసాగుతున్న చికిత్స కొనసాగుతోందని పేర్కొన్నారురాష్ట్ర వ్యాప్తంగా 134 ఆక్సిజన్ జనరేషన్(పీఎస్ఎ) ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు అన్నారు. 50 అంతకంటే ఎక్కువ పడకలున్న ఆస్పత్రుల్లో జనరేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సెప్టెంబరు నాటికి 97 ప్లాంట్లు ఏర్పాటవుతాయని, మిగిలిన 37 ప్లాంట్లు రానున్న మార్చి నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు.ఆస్పత్రుల్లో నాడు ? నేడు కార్యక్రమాలు చేపట్టిన తర్వాత వాటి నిర్వహణకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం తెలిపారు.. రోగులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందాలని, 21 రోజులలో కచ్చితంగా ఆరోగ్యశ్రీ, 104, 108 బిల్లులు చెల్లించాలని ఆదేశించారుజిల్లాల్లో హెల్త్ హబ్స్‌పై సీఎంకు అధికారులు వివరాలు అందించారు. ఏయే చికిత్సల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారన్నదానిపై తెలిపారు. క్యాన్సర్, గుండెజబ్బులు, చిన్నపిల్లల సర్జరీలకోసం అధికంగా ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. ఈ వ్యాధులకు వైద్యసేవలు ఇక్కడ హబ్స్‌లో అందేలా.. ఆ రకమైన స్పెషాల్టీ ఆస్పత్రుల ఏర్పాటుకు హబ్స్‌లో ప్రాధాన్యత ఇచ్చే దిశగా చూస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా వస్తున్న 16 మెడికల్‌కాలేజీలు, ఆధునీకరిస్తున్న 11 పాత వైద్య కళాశాలలు, ఈ హెల్త్‌హబ్స్‌తో ఆరోగ్యరంగం బలోపేతం అవుతుందని సీఎం జగన్ ఆకాక్షించారు. హెల్త్‌హబ్స్‌కు స్థలాలు.. ఆవాసాలకు దగ్గరగానే ఉండేలా చూడాలని, అప్పుడే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తారని తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాలు అందాలన్నదే ప్రధాన లక్ష్య అధికారులకు సీఎం నిర్దేశించారు.ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి, వైద్యారోగ్యశాఖ మంత్రి ఆళ్లనాని, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతం సవాంగ్, కోవిడ్ కమాండ్ అండ్ కంట్రోల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వైద్య,ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనేజిమెండ్ అండ్ వాక్సినేషన్) ఎం రవిచంద్ర, 104 కాల్ సెంటర్ ఇంఛార్జ్ ఎ.బాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ ఎ మల్లిఖార్జున్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ వి విజయరామరాజు, పరిశ్రమలశాఖ డైరెక్టర్ జెవిఎన్ సుబ్రమణ్యం, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఎమర్జెన్సీ చీకటి రోజుల్ని ఎన్నటికీ మరిచిపోలేం : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. 1975 నాటి ఎమర్జెన్సీ చీకటి రోజులను ఎన్నటికీ మరవలేమన్నారు. 1975 నుంచి 1977 వరకు వ్యవస్థీకృత పద్ధతిలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. తన ట్విట్టర్‌లో ఖాతాలో ప్రధాని మోదీ ఈ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య మూలాలను కాంగ్రెస్ ధ్వంసం చేసిందని, దానికి సంబంధించిన సాక్ష్యాలను ప్రధాని తన ట్వీట్‌లో పొందుపరిచారు. ఇన్‌స్టాగ్రామ్ లింకు ద్వారా కాంగ్రెస్ చేసిన అకృత్యాలను ఆయన గుర్తు చేశారు. ఎమర్జెన్సీని ఎందరో హేమాహేమీలను వ్యతిరేకించారని, భారత ప్రజాస్వామ్యాన్ని వారు పరిరక్షించినట్లు ఆయన చెప్పారు. డార్క్ డేస్ ఆఫ్ ఎమర్జెన్సీ హ్యాష్‌ట్యాగ్‌తో మోదీ ఇన్‌స్టాలో కొన్ని అంశాలను వెల్లడించారు.46 ఏళ్ల క్రితం ఇదే రోజున ప్రధాని ఇందిరా గాంధీ దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీని అమలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇందిర అవకతవకలకు పాల్పడినట్లు అలహాబాద్ హైకోర్టు తన తీర్పులో తెలిపింది. దీంతో ఆమెను ఆరేళ్ల పాటు పార్లమెంట్ నుంచి బహిష్కరించారు. ఆ సమయంలో ప్రధాని ఇందిరా దేశవ్యాప్త ఎమర్జెన్సీ ప్రకటించారు. రాజ్యాంగ హక్కుల్ని కాలరాశారు. పౌర స్వేచ్ఛను హరించారు. మీడియాను తీవ్రంగా అణిచివేశారు. ఆ సమయంలో అనేక మంది నేతల్ని జైలు పాలు చేశారు.

# కోర్ట్ మొట్టి కాయ వేస్తె గాని దిగిరాని జగన్ సర్కార్



అమరావతి జూన్ 25 పంతాలు, పట్టుదలలు మితి మీరితే అందుకు మూల్యం చెల్లించుకోక తప్పదు. పంతాలకు, పట్టింపులకు సడలింపులు ఉండకుంటే.. మొట్టికాయలు పడతాయి. పరువు ప్రతిష్టలు మంటగలుస్తాయని అనుభవంతో కానీ సిఎం జగన్ రెడ్డికి తెలిసిరాలేదు. పది, ఇంటర్ పరీక్షలను రద్దుచేయాలని ఎప్పటినుండో నారా లోకేష్ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పరీక్షలు రద్దు చేస్తే.. ఆ ఘనత అంతా లోకేష్కే? దక్కుతుందన్న అనుమానంతో మొండిగా పరీక్షలు నిర్వహించాలనుకున్న జగన్ రెడ్డికి సుప్రీంకోర్టు బలంగా మొట్టికాయ వేశాక కానీ.. తన నిర్ణయానికి వెనక్కి తీసుకున్నారు. పరీక్షలు రద్దు చేస్తే.. ఆ ప్రభావం సిఎం జగన్ రెడ్డికే దక్కుతుంది తప్ప మాజీ మంత్రి నారా లోకేష్కు? దక్కదని ఆయన తెలుసుకోలేకపోతున్నారు. ఎందరెందరో ఏవేవో డిమాండ్ చేస్తుంటారు. ఆ డిమాండ్లును ప్రభుత్వం అమలు చేస్తే.. ఇంత మంది కోరుకున్నారు. వారి కోరిక నెరవేర్చామని గొప్పగా చెప్పుకోవచ్చు. కానీ లోకేష్ రాజకీయంగా ఎదిగారని.. జగన్ రెడ్డి పంతానికి, పట్టుదలకు పోయారు. అందుకు మూల్యం చెల్లించుకునే పరిస్థితి ఎదురురావటంతో వెంటనే పంతాన్ని పక్కన పెట్టారు. ఇక అసలు విషయానికి వస్తే..22 రాష్ట్రాలు పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రద్దు చేసినా.. మేము ఆ పరీక్షలు రద్దు చేయం.. జులైలో నిర్వహిస్తాం.. అని మొండి వైఖరితో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయటంతో ఆగ్రహం చెందిన న్యాయమూర్తులు మీరు పరీక్షలు నిర్వహించాలనుకుంటూ.. ఏ ఒక్క విద్యార్థి చనిపోయినా.. కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఏ విధంగా పరీక్షలు నిర్వహిస్తారో.. గదికి ఎంత మంది విద్యార్థులను కూర్చోపెడతారు.. ఎన్ని గదులు ఏర్పాటు చేయాలనుకుంటున్నారో అఫిడవిట్ దాఖలు చేయాలని అని సుప్రీంకోర్టు ఆదేశించింది.దీంతో సిఎం జగన్ రెడ్డికి నిన్నటి వరకు పైనున్న కళ్లు ఒక్కసారిగా కిందకి వచ్చాయంటున్నారు రాజకీయ విశ్లేషకులు. వెంటనే మంత్రిని పిలిపించి మీడియా సమావేశం నిర్వహించి పరీక్షలు రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేశారు.వాస్తవానికి పరీక్షలు నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు లేవు. విద్యార్థులకు అందుబాటులో ఉండాల్సిన గదులు కూడా తక్కువగా ఉన్నాయి. అప్పటికి చూసుకోవచ్చు.. తాత్కాలికంగా ఇలా గడుపుదామనుకుంటే.. న్యాయస్థానం ఆగ్రహానికి గురి కావాల్సి వచ్చింది. ఒక విద్యార్థి చనిపోయినా.. కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంటుంది.. తస్మాత్ జాగ్రత్త అని ఉన్నత న్యాయస్థానం ఆదేశించటంతో.. అసలుకే ఎసరు వస్తుంది? కొంప మునుగుతుంది అన్న భయాందోళనతో పంతం వీడారు.పట్టుదలను పక్కన పెట్టారు సిఎం జగన్ రెడ్డి. ఇప్పటికైనా న్యాయస్థానాన్ని దిక్కరించినా? సూచనలు, సలహాలు పాటించకపోయినా.. పంతాలకు, పట్టింపులకు పోయి మొండిగా వ్యవహరిస్తే.. మొట్టికాలు పడతాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# రాయలసీమ ఎత్తిపోతల చేపడితే ఏపీ సీఎస్ జైలుకే..



చెన్నై : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టుపై జాతీయ హరిత ట్రిబ్యునల్ ( ఎన్జీటీ ) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్జీటీ ఆదేశాలకు విరుద్ధంగా పనులు చేపడితే ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని జైలుకు పంపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఎన్జీటీ ఆదేశాలను ఉల్లంఘిస్తూ రాయలసీమ ఎత్తిపోతల పనులు చేస్తున్నారని తెలంగాణ వాసి గవినోళ్ల శ్రీనివాస్ ధిక్కరణ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ ధిక్కరణ పిటిషన్‌ను చెన్నై ఎన్జీటీ ఇవాళ విచారించింది.ఎత్తిపోతల తాజా పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, చెన్నైలోని కేంద్ర పర్యావరణ శాఖ ప్రాంతీయ కార్యాలయానికి ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 12కి ఎన్జీటీ వాయిదా వేసింది. పర్యావరణ అనుమతులు లేకుండా పనులు జరపొద్దని గతంలోనే ఏపీ ప్రభుత్వానికి ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది.

# వ్యవసాయం దండగన్న వ్యక్తి చంద్రబాబు: పెద్దిరెడ్డి


అమరావతి: సీఎం వైఎస్ జగన్ రైతుల పక్షపాతి అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " రైతుల గురించి చంద్రబాబు ఎప్పుడూ ఆలోచించలేదు. వ్యవసాయం దండగన్న వ్యక్తి చంద్రబాబు. చిత్తూరు జిల్లాలో 90శాతం పల్ప్ ఫ్యాక్టరీలన్నీ చంద్రబాబు బంధువులవే. పల్ప్ కంపెనీలన్నీ సిండికేట్ అయి ధరలను ధరలను తగ్గించాయి. ప్రభుత్వంపై బురద జల్లేందుకే చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని" ఆగ్రహం వ్యక్తం చేశారు."మామిడి రైతులు ప్రతి రాష్ట్రంలో



ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు పడటంతో మామిడి ధరలు తగ్గిపోయాయి. అవసరానికి మించి దిగుబడి ఉంటే ధర తగ్గడం కామన్. 9 రూపాయలకు కిలో చొప్పున ఉన్న ధరలు.. 4 రూపాయలకు పడిపోయింది. మ్యాంగో బోర్డ్ ఏర్పాటు ప్రతిపాదనలు సీఎం జగన్ కేంద్రానికి పంపడం జరిగింది.నేను వ్యాపారం చేయడానికి ఫ్యాక్టరీ పెట్టలేదు.. నాకు సంబంధించిన తోటల కోసమే సింగిల్ లైన్ ఫ్యాక్టరీ పెట్టాను.మా వాటా నీళ్లు మేం తీసుకుంటాం.. అక్రమంగా నీళ్లు తీసుకోము.అక్రమ ప్రాజెక్టు మేము కట్టడం లేదు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలని కేసీఆర్ స్వయంగా జగన్‌కు చెప్పారు. ఆ సమావేశంలో నాతో పాటు కామెంట్ చేసిన తెలంగాణ మంత్రి కూడా ఉన్నారు. రాయలసీమలో ప్రతి ఊరుకు నీళ్లివ్వాలని స్వయంగా కేసీఆర్ చెప్పారు" అని తెలిపారు.

# జగన్ దెబ్బకి రిలయన్స్ వెనక్కి.. ట్రైటాన్ జంప్: లోకేష్

అమరావతి: ఏపీ సర్కారు తీరుతో రెండ్రోజుల్లో దాదాపు 17 వేల కోట్ల పెట్టుబడులు తరలిపోయాయని తెలుగుదేశం పార్టీ నేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. జగన్ దెబ్బకి రిలయన్స్ వెనక్కి పోయిందని, ట్రైటాన్ జంప్ అయిందంటూ ఆయన ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలో తెచ్చిన లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రిలయన్స్, ట్రైటాన్‌లను జగన్ తరిమేశారని అన్నారు. డూబు క్యాలెండర్‌లో ఉద్యోగాల్లేవని కొత్త కంపెనీలు రావడం లేదని, ఉన్నవీ వెళ్లిపోతున్నాయని, ఇలా అయితే యువతకు ఉపాధి ఎలా అని లోకేష్ ప్రశ్నించారు.



# దేశంలో 51వేలకు దిగివచ్చిన కరోనా కేసులు



న్యూఢిల్లీ : దేశంలో కరోనా మహమ్మారి దిగి వస్తున్నది.. నిన్న మొన్నటి వరకు కేసులు పెరగ్గా.. శుక్రవారం మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గడిచిన 24 గంటల్లో 51,667 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని కేంద్ర కుటుంబ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపింది. తాజాగా మరో 64,527 మంది బాధితులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. వైరస్ బారినపడి 1,329 మంది మృత్యువాత పడ్డారు. కొత్తగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 3,01,34,445కు పెరిగింది. మొత్తం 2,91,28,267 మంది బాధితులు కోలుకున్నారు. ఇప్పటి వరకు వైరస్ బారినపడి 3,93,310 మంది మృతి చెందారు.ప్రస్తుతం దేశంలో 6,12,868 యాక్టివ్ కేసులున్నాయని మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రస్తుతం జాతీయ రికవరీ రేటు 96.66శాతంగా ఉందని చెప్పింది. వీక్లీ పాజిటివిటీ రేటు 3శాతానికి పడిపోయిం దని, వీక్లీ పాజిటివిటీ రేటు 2.98శాతానికి తగ్గిందని పేర్కొంది. టీకా డ్రైవ్‌లో భాగంగా 30,79,48,744 మోతాదులు పంపిణీ చేసినట్లు తెలిపింది. అలాగే ఇప్పటి వరకు మొత్తం 39.95కోట్ల కొవిడ్ శాంపిల్స్ పరీక్షించినట్లు వివరించింది.

# భావోద్వేగాలు రెచ్చగొట్టే ఉద్దేశం మాకు లేదు: పేర్ని నాని

విజయవాడ: రాజకీయ అవసరాల కోసమే తెలంగాణ నేతల విమర్శలు చేస్తూ భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారని మంత్రి పేర్ని నాని విమర్శించారు. తెలంగాణ కోసం వైఎస్ఆర్ ఏం చేశారో అందరికీ తెలుసు అన్నారు. కృష్ణా నది నుంచి గ్లాసు నీరు కూడా మేం అదనంగా తీసుకోవడం లేదు. శ్రీశైలం, సాగర్‌లో కేటాయించిన నీటినే వాడుకుంటున్నాం అని స్పష్టం చేశారు. కృష్ణా జలాల వినియోగంపై సందేహాలుంటే చర్చించేందుకు సీఎం సిద్ధంగా ఉన్నారని.. నీటి వివాదంపై తెలంగాణ నేతలు రెచ్చగొట్టేలా



వ్యవహరించొద్దని సూచించారు పేర్ని నాని.భావోద్వేగాలు రెచ్చగొట్టే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని పేర్ని నాని తెలిపారు. కేంద్రం, పొరుగు రాష్ట్రాలతో సఖ్యతగా ఉండాలనేదే సీఎం విధానం అన్నారు. సుప్రీం ఆదేశాలతోనే పరీక్షలు రద్దు చేశామని తెలిపారు. పరీక్షలు రద్దయితే చంద్రబాబు పైశాచిక ఆనందం పొందుతున్నారు.. పిల్లల భవిష్యత్‌ను రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారు అంటూ పేర్ని విమర్శించారు.

# సంపాదకీయం

శనివారం 26 జూన్ 2021

## మూడవ కూటమి ఏర్పాటు సాధ్యమేనా?

దేశంలో మూడో ఫ్రంట్ వస్తుందంటూ సాగుతున్న ప్రచారం బీజేపీకి పండుగలా కనిపిస్తోంది. అందులోనూ సవాలక్ష విభేదాలున్న పార్టీలు అన్నీ కలిపి జట్టు కడతామంటున్నాయి. కమలం పార్టీని కట్టడి చేయాలంటే తమ మధ్య ఉన్న సైద్ధాంతిక వైరుధ్యాలు, ఆధిపత్య పోరును పక్కన పెట్టి ఫ్రంట్ లో భాగస్వామ్యం వహించాలనేది మేధావుల సూచన. కానీ కాంగ్రెసు పార్టీ ఇప్పటికే ఒక కూటమికి సారథ్యం వహిస్తోంది. దానిని కాదంటూ మరో కుంపటి పెట్టడానికి హస్తం పార్టీ అంగీకరించే ప్రసక్తే లేదు. అన్ని పార్టీలు తమతో కలిసి రావాలని కాంగ్రెసు కోరుకుంటోంది. ఇంతవరకూ కాంగ్రెసుతో కలిసి నడిచిన పార్టీలు వివిధ రాష్ట్రాల్లో దానిని వదిలించుకోవాలని చూస్తున్నాయి. తమ పార్టీలకు కాంగ్రెసు అదనపు బారంగా భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెసు లేకుండా ఫ్రంట్ కట్టడం సాధ్యమా? ఒకవేళ రాజకీయ అవసరాల కోసం గుంపుగా చేరినా మనుగడ సాగించగలదా? అన్న ఆసక్తి ఏర్పడుతోంది. శరద్ పవార్, యశ్వంత్ సిన్హా వంటి నాయకులు కూటమి పేరు బహిరంగంగా చెప్పకుండా లోపాయకారీ సమావేశాలను దశలవారీగా నిర్వహించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. తొలి సమావేశానికి శరద్ పవార్ ఆతిథ్యమిచ్చారు. వీటన్నిటికీ తెరచాటు వ్యూహం ప్రశాంత్ కిశోర్ నిర్వహిస్తున్నారు. దేశ రాజకీయాల్లో కీలకమైన ఈ పరిణామం ఎటు దారి తీస్తుందోనన్న ఆసక్తి వ్యక్తమవుతోంది. పార్టీలన్నిటికీ కలవాలని ఉంది. అయితే అది సైద్ధాంతికంగా కాదు. అన్ని రాష్ట్రాల్లోనూ అధికారాన్ని బీజేపీ క్రమేపీ స్థిర పరుచుకుంటోందనే భయమే వాటిని ఒక గూటికి చేరుస్తోంది. ఒక్కసారి అధికారం బీజేపీ వశమైతే శాశ్వతంగా అక్కడ తిష్ట వేస్తుంది. బీజేపీ బలపడిన తర్వాత ప్రాంతీయ పార్టీలు ప్రాబల్యం కోల్పోతున్నాయి. అందుకే ప్రాంతీయ నేతలు తమ హవా చూపించాలంటే బీజేపీని నివారించడం అనివార్యంగా భావిస్తున్నారు. జాతీయ పార్టీ కాంగ్రెసు నుంచి గడచిన మూడు దశాబ్దాల్లో ఇటువంటి భయం ఎన్నడూ ఎదురు కాలేదు. కమలం పార్టీ మాత్రం కలవరం కలిగిస్తోంది. ఢిల్లీలో పదిహేనుమంది ప్రముఖ నేతల సమావేశాన్ని ఈ కోణంలోనే చూడాలి. ఎన్సీపీ, తృణమూల్, ఆప్, సీపీఐ నాయకులు బహిరంగమవుతున్నారు. ఆర్జెడీ, జేడీఎస్, సీపీఎం వంటి పార్టీలు సైతం ఈ చర్చలను స్వాగతిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయాలకు అవసరమైన ప్రత్యామ్నాయ అజెండాను ప్రాథమికంగా తయారు చేయడం లక్ష్యంగా చర్చలకు శ్రీకారం చుట్టారు. అయితే కేవలం రాజకీయ ప్లాట్ ఫామ్ గా కాకుండా దేశంలోని మేధోవర్గాలను సైతం కలుపుకు పోవాలనేది ఎత్తుగడ. వివిధ రంగాలకు చెందిన జావేద్ అక్తర్, కరణ్ థాపర్ వంటి వారినీ భాగస్వాములను చేస్తున్నారు. దీనివల్ల ప్రజల్లో విస్తృతమైన మద్దతు లభిస్తుందనేది అంచనా.కాంగ్రెసు నేతృత్వంలోని యూపీఏ కూటమిలో చీలిక తేగలిగితే మాత్రమే కొంతవరకూ మూడో ఫ్రంట్ సక్సెస్ సాధించేందుకు అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రదాన ప్రత్యర్థి కాంగ్రెసు మాత్రమే. ప్రాంతీయ నేతలు ఎన్ని ఎత్తుగడలు వేసినా ప్రజాక్షేత్రంలో ఇతర పార్టీలకు పాన్ ఇండియా ఇమేజ్ లేదు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల ప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక వంటి చోట్ల కాంగ్రెసు , బీజేపీలు ముఖాముఖి తలపడుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలు, ఇతర ప్రాంతాలతో కలుపుకుంటే 200 పైచిలుకు స్థానాలలో హస్తం , కమలం పార్టీలే ముఖాముఖి పోటీ చేస్తున్నాయి. ఇతర మిత్రపక్షాలను కలుపుకుంటే మరో 70 స్థానాలు కాంగ్రెసు కూటమికి బీజేపీకి మధ్య పోటీ ఉంటుంది. దాదాపు లోక్ సభ సీట్లలో సగం పోటీ కాంగ్రెసు, కమలం మధ్యనే కేంద్రీకృతమై ఉంటుంది. అటువంటి స్థితిలో కాంగ్రెసును పక్కన పెట్టి చేసే ప్రయత్నాలు పెద్దగా రాణించవని ఎవరినడిగినా చెప్పేస్తారు. అయితే తొలి దశలో ఇతర పక్షాల మధ్య ఏకాభిప్రాయం వచ్చాక హస్తం పార్టీని కూడా అభ్యర్థించేందుకు రాయబారం నడిపేందుకూ చాన్సులున్నాయి.దేశంలోని పెద్ద ప్రాంతీయ పార్టీలు బీజేపీతో పాటు కాంగ్రెసు ప్రాధాన్యాన్ని కూడా తగ్గించాలనే యోచన చేస్తున్నాయి. సమాజ్ వాదీ, ఎన్సీపీ, తృణమూల్, ఆప్ వంటి పార్టీలు ఈవిషయంలో ముందు వరసలో ఉన్నాయి. కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనకు పెద్ద అవకాశాలు లభించలేదనేది ఎన్సీపీ అధినేత పవార్ ఆరోపణ. ప్రదాని పదవి దక్కకపోయినా ఉప ప్రధాని, రాష్ట్రపతి వంటి పదవులకు తాను అర్హుడిననేది ఆయన ఆలోచన. బీజేపీతోనూ పవార్ కు శతృత్వం లేదు. కానీ బీజేపీ అప్పగించే పదవులు ఆయనకు సంత్రుప్తి నివ్వవు. ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడానికి ఇష్టపడక మహారాష్టలో చిరకాల మిత్రపక్షమైన శివసేననే బీజేపీ పక్కన పెట్టేసింది. అంటే పదవుల విషయంలో రాజీ లేదనే సంకేతాలనే ఇచ్చింది. బిహార్ లో మాత్రం నితీశ్ కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది. అది వ్యూహాత్మక ఎత్తుగడ. తాను కాదంటే నితీశ్ ఆర్జెడీతో చేతులు కలుపుతాడు. అందుకే బీజేపీ తన ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటుంది. పవార్ కూడా అదే రకమైన ఎత్తుగడలతో రాజకీయం నడుపుతారు. త్యాగం చేయకుండా పార్టీ , వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్ద పీట వేయడం పవార్ కు అలవాటు. ఇటువంటి నేపథ్యంలో కాంగ్రెసు పార్టీ మూడో ఫ్రంట్ నాయకుల ప్రయత్నాలను మనసారా ఆహ్వానించే పరిస్థితి లేదు. గతంలో కేంద్రంలో రెండు సందర్భాల్లో కాంగ్రెసు పార్టీ ఇతర కూటములకు మద్దతిచ్చింది. కానీ తాత్కాలికంగా మాత్రమే. తొమ్మిదో దశకం మొదట్లో చంద్రశేఖర్ నాయకత్వంలోని కూటమికి మద్దతిచ్చి రోజుల వ్యవధిలోనే కూల్చేసింది. 96లో యునైటెడ్ ఫ్రంట్ కు మద్దతిచ్చింది. అది కూడా రెండేళ్లకే కూలిపోయింది. అందువల్ల ఇతర పార్టీల ప్రయోజనాల కోసం ఏడేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న హస్తం పార్టీ త్యాగం చేయాలనుకోదు. పైపెచ్చు ఈ కూటమి బలపడుతుందని కాంగ్రెసువాదులకు అనుమానం ఏర్పడితే అక్కడక్కడా బీజేపీకి సహకరించే ప్రమాదం కూడా లేకపోలేదు. ప్రస్తుతమున్న రాజకీయ వాతావరణంలో ముఖాముఖి పోటీ ఏర్పడాలంటే కాంగ్రెసు చుట్టూ ఇతర పార్టీలు చేరితేనే మేలు. జాతీయంగా గట్టి కూటమి ఏర్పడుతుంది. హస్తం పార్టీని ఆవల పెట్టి ఎన్ని సార్లు భేటీలు జరిగినా, మంతనాలు నిర్వహించినా విఫల ప్రయత్నాలే

# పాఠశాల ప్రాంగణంలో 600లకు పైగా గుర్తు తెలియని అస్థిపంజరాలు

న్యూ ఢిల్లీ జూన్ 25 కొద్ది రోజుల క్రితమే బ్రిటిష్ కొలంబియాలో మూసేసిన ఓ పాఠశాల ప్రాంగణంలో 215 అస్థిపంజరాలు బయటపడ్డ తీవ్ర కలకలం సృష్టించింది. ఈ సంఘటన మరువక ముందే మరో దారుణం బయటపడింది. వాంకోవర్‌లోని మారివల్ ఇండియన్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో 600లకు పైగా గుర్తు తెలియని అస్థిపంజరాలను స్థానిక అధికారులు గుర్తించారు. ఇవన్నీ చిన్నారుల సమాధులేనని తెలుస్తోంది. తవ్వకాలు చేపట్టి పిల్లల అవశేషాలను బయటకు తీస్తున్నారు.హత్యపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కెనడాకు చెందిన అనేక మంది పిల్లలు క్రిస్టియన్ మిషినరీ పాఠశాల్లలో చదివేవారు. అయితే ఆ పాఠశాలల్లో అనేక దారుణాలు జరిగేవని నిజ నిర్ధారణ కమిషన్ ఓ నివేదికలో వెల్లడించింది. సరిగ్గా పట్టించుకోకపోవడం వల్ల కనీసం 3,200 మంది పిల్లలు చనిపోయి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులపై శారీరక, లైంగి వేధింపులు జరిగాయని, మాతృభాష మాట్లాడినందుకు పిల్లలను కొట్టేవారని ఇటీవలె కెనడా అంగీకరించింది. ఇదిలా ఉంటే ఆ పాఠశాలల్లో ఇంతకు మించిన పరిణామాలేమైనా జరిగాయా అనే కోణంలో కూడా అనేక ప్రశ్నలు వస్తున్నాయి. ఏదైనా ప్రకృతి విపత్తు లాంటిది సంభవించి ఈ దారుణాలు జరిగాయా అనే వైపున కూడా అధ్యయనాలు కొనసాగుతున్నట్లు స్థానిక అధికారులు తెలుపుతున్నారు.ఈ ఘటనపై ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోగ్ర్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలియగానే తన హృదయం బద్ధలైందని ట్విట్టర్ ద్వారా పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన వాస్తవాలను తాము బయటపెడతామని ఆయన ప్రకటించారు.

# గర్భిణులకు కోవిడ్ టీకా ఇవ్వాల్సిందే: ఐసీఎంఆర్

న్యూఢిల్లీ: కోవిడ్ టీకాలను గర్భిణులకు ఇవ్వవచ్చు అని కేంద్ర ఆరోగ్యశాఖ తన మార్గదర్శకాల్లో సూచించిందని, ప్రెగ్నెంట్ మహిళల్లో వ్యాక్సినేషన్ ఉపయోగపడుతుందని, వారికి టీకాలు ఇవ్వాల్సిందే అని ఐసీఎంఆర్ డైరక్టర్ జనరల్ డాక్టర్ బలరామ్ భార్గవ్ తెలిపారు. సార్స్ సీవోవీ2 వేరియంట్లు అయిన ఆల్ఫా, బీటా, గామా, డెల్టాలపై కోవీషీల్డ్, కోవాగ్జిన్ టీకాలు పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 12 దేశాల్లో డెల్టాప్లస్ కేసులు ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇండియాలో 50 కేసులను గుర్తించినట్లు తెలిపారు. డెల్టా ప్లస్ వైరస్‌ను ఐసోలేట్ చేసి కల్చర్ చేస్తున్నామని, మిగితా వేరియంట్లకు చేసిన పరీక్షలనే చేస్తున్నామని, ల్యాబ్‌ల్లో వ్యాక్సిన్ సమర్థతను పరీక్షిస్తున్నామని, మరో పది రోజుల్లో ఫలితాలు వస్తాయని బలరామ్ భార్గవ్ తెలిపారు.ప్రస్తుతం ప్రపంచంలో ఒకే ఒక దేశం పిల్లలకు వ్యాక్సిన్ ఇస్తున్నట్లు ఐసీఎంఆర్ చీఫ్ తెలిపారు. అయితే మరి చిన్న పిల్లలకు వ్యాక్సిన్ అవసరమా అన్నది ఇంకా తెలియని ప్రశ్నగానే మిగిలిపోయిందన్నారు. డేటా పూర్తిగా తెలియనంత వరకు.. పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వలేమని బలరామ్ భార్గవ్ వెల్లడించారు. అయినా తాము ఓ చిన్నపాటి స్టడీ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. 2 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు పిల్లల్లో పరీక్షిస్తున్నట్లు తెలిపారు. వాటి ఫలితాలు సెప్టెంబర్ వరకు వస్తాయన్నారు. కానీ పిల్లల వ్యాక్సినేషన్‌పై అంతర్జాతీయంగా చర్చలు జరుగుతున్నాయని, వారికి వ్యాక్సిన్ ఇవ్వాలా వద్దా అన్న కోణంలో సంప్రదింపులు కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్‌లో డెల్టా పాజిటివ్ వచ్చిన ఇద్దరు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది.

# విశాఖలో వలస నాయకులకే డిమాండ్

విశాఖపట్టణం, జూన్ 25, (న్యూస్ పల్స్)ఈ రకమైన వింత డిమాండ్ ని ఎవరూ ఇప్పటిదాకా విని ఉండరు. అసలు అలాంటివి ఎవరూ చేసి కూడా ఉండరు. రాజకీయాలు ఎంత దిగజారిపోయినా, నైతిక విలువల పతనం ఎంతలా పాతాళానికి చేరుకున్నా కూడా ఎవరూ ఈ తరహా కోరికలు కోరరు. కానీ విజయసాయిరెడ్డి విషయంలో మాత్రం విశాఖ విపక్షం గట్టిగానే డిమాండ్ చేస్తోంది. ఆయన విశాఖను వదిలిపోవాలట. పోనీ పొరుగున ఉన్న విజయనగరమో, శ్రీకాకుళంలోనో కూడా ఉండరాదేరాదుట. ఆయన ఏకంగా ఉత్తరాంధ్రా దరిదాపుల్లో లేకుండా మూటా ముల్లె సర్దుకుని వచ్చిన చోటుకే వెళ్ళిపోవాలట. ఇదేమైనా బాగుందా తమ్ముళ్ళూ అంటే అవును అలాగే జరగాలి, అదే మా డిమాండ్ అంటున్నారు పసుపు పార్టీ నేతలు.ఒక్క విజయసాయిరెడ్డి, అవతల దశాబ్దాల తరబడి రాజకీయం చేస్తున్న వారున్నారు. వేళ్ళన్నీ పూర్తిగా భూమి లోతుల్లో పెనవేసుకుని పోయిన మహా రాజకీయ నష్టాలు కూడా ఉన్నారు. మరి ఇంతమంది ఉద్ధండులు తెలుగుదేశం పార్టీలో ఉంటే ఇటువైపు గట్టిగా చెప్పాలంటే విజయసాయిరెడ్డి మాత్రమే ఉన్నారు. ఆయన వలస వచ్చిన నేత అట. పోనీ అలా అనుకున్నా అది విజయసాయిరెడ్డితోనే మొదలుకాలేదుకదా. ఎంతో మంది విశాఖ వచ్చి గెలిచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారు కదా. మరి విజయసాయిరెడ్డితోనే వచ్చిన పేచీ ఏంటి అన్నదే ఇక్కడ అర్ధం కాని ప్రశ్న.విజయసాయిరెడ్డి విశాఖ మొత్తాన్ని దోచేసుకుంటున్నారుట. ఆయన వచ్చాక భూ కబ్జాలు ఎక్కువయ్యాయట. ఆయన్ని భరించలేమని చెప్పేస్తున్నారు. పోనీ ఆయన భూ కబ్జాలు చేశారు అనే అనుకున్నా రెండేళ్ల క్రితం దాకా ఉన్నది తెలుగుదేశం ప్రభుత్వమే కదా. ఆయన 2016 నుంచి విశాఖలోనే ఉంటున్నారు కదా. నాడు లేని ఆరోపణలు ఇపుడే ఎందుకు వస్తున్నాయి. అంటే ఆయన ప్రత్యర్ధులకు కొరకరాని కొయ్య అయ్యారు. ప్రతిపక్షా నేతల భూ కబ్జాల మీద ఉక్కు పాదమే మోపుతున్నారు. ఎంత మంది ఎమ్మెల్యేలు ఉండనీ, మంత్రులు ఉండనీ, అధికారం అంతా ఆయన కనుసన్నలలోనే సాగుతోంది. విజయసాయిరెడ్డి ఆదేశాలతోనే జేసీబీలు కదులుతాయి. టార్గెట్ చేసిన భూముల్లోకి దిగి మూలాలు కదిలించేస్తాయి. అదే కదా ప్రత్యర్ధులకు పట్టుకున్న భయం అని వైసీపీ నుంచి వినిపిస్తున్న మాట.ఇక తెలుగుదేశం నాయకులు మాటకు వస్తే చాలు చాలెంజ్ చేస్తున్నారు. ఫలనా విషయంలో మా తప్పు లేదని రుజువు చేసుకుంటాం, మరి విజయసాయిరెడ్డి విశాఖ వదిలిపెట్టి వెళ్ళిపోతారా, ఆయన ఉత్తరాంధ్రా పొలిమేరలలో ఉండను అని మాట ఇస్తారా అంటూ సవాళ్ళు చేస్తున్నారు. అసలు విజయసాయిరెడ్డికి విశాఖతో ఏం పని ఒక

టీడీపీ నాయకుడు ప్రశ్నిస్తే విజయసాయిరెడ్డి వచ్చి విశాఖను భ్రష్టు పట్టించేశారు అని మాజీ మంత్రి ఒకరు అంటారు. మొత్తానికి కన్నెర్రగా విజయసాయిరెడ్డి తయారు అయ్యారు. సరే రాజకీయాల్లో ఇవన్నీ మామూలే. అధికారంలో ఉన్న వారి నుంచి విపక్షానికి ఎపుడూ ఇబ్బందులు వస్తూంటాయి.అలాగని ఊరు విడిచిపోవాలని, అసలు విశాఖ అన్న ఊసే తలవద్దనే అధికారం ఎవరిచ్చారో మరి అంటున్నారు మేధావులు కూడా.నిజానికి రాజ్యాంగం ప్రకారం ఎవరైనా ఎక్కడైనా ఉండవచ్చు. ఆ విధంగానే కదా విశాఖ నిండా తెలుగుదేశం పార్టీ వలసనాయకులు పాతుకుపోయారు. మరి ఒక్క విజయసాయిరెడ్డి మీదనే ఎందుకు అభ్యంతరం. అంటే ఆయన్ని అసలు తట్టుకోలేకపోతున్నారట. మరి వైసీపీది చూస్తే గట్టిగా రెండేళ్ల పాలన మాత్రమే పూర్తి అయింది. మరో మూడేళ్ళు చేతిలో ఉంది. ఇపుడు విజయసాయిరెడ్డితోనే తట్టుకోలేక పొమ్మంటే రేపటి రోజున సీఎం ఆఫీస్ తో సహా జగనే విశాఖ వచ్చేస్తున్నారు. మరి అపుడు పరిస్థితి ఏమిటి.. సీఎం ని పొమ్మనగలరా. లేక తామే పలాయనం చిత్తగిస్తారా. ఈ ముచ్చట రానున్న రోజులలో చూడాల్సిందే.

# అనంతలో మూడింట ఒక వంతు వేరుసెనగ క్వింటాళ్లు



అనంతపురం, జూన్ 25, (న్యూస్ పల్స్) ఖరీఫ్‌లో రైతులకు పంపిణీ కోసం ప్రభుత్వం సేకరించి సిద్ధంగా పెట్టుకున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాల్లో దాదాపు మూడింట ఒక వంతు (33 శాతం) అమ్మకం అయ్యే పరిస్థితి లేదని తెలుస్తోంది. సుమారు లక్షన్నర క్వింటాళ్ల వరకు మిగిలిపోతాయని అంచనాకొచ్చారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే లక్ష క్వింటాళ్లకుపైన మిగులుతాయంటున్నారు. సీడ్‌ను ఎలాగైనా సేల్ చేయించేందుకు పంపిణీ గడువును దశలవారీగా పెంచుతూ వచ్చారు. చివరిగా ఈ నెలాఖరును వ్యవధిగా నిర్ణయించారు. ఖరీఫ్‌లో రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో నాలుగున్నర లక్షల క్వింటాళ్ల రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీకి ప్రణాళిక వేసుకొని ఆ మేరకు సీడ్‌ను రైతుల నుండి నేరుగా సేకరించారు. మే 17 నుండి రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీ ప్రారంభించారు. రైతుల పేర్ల నమోదు మే పది నుండే మొదలుపెట్టారు. మామూలుగా వేరుశనగ విత్తనాల పంపిణీ జూన్ 15 కల్లా పూర్తవుతుంది. తొలకరి వానలకే రైతులు విత్తనాలు వేస్తారు.ఈ ఏడాది ఆదిలోనే వర్షానికి వర్షానికి మధ్య అంతరం (డ్రైస్పెల్), నిరుటి అధిక వర్షాల అనుభవం, సబ్సిడీ విత్తనం ధర అధికంగా నిర్ణయించడం, నాణ్యతలేమి, తమ విత్తనాలను తమకే అధిక ధరలకు అమ్మడం, ఒక రైతుకు గరిష్టంగా మూడు మూటల కాయలేననడం, కరోనా రెండోదశ ఉధృతి పర్యవసానాలు, ఇత్యాది కారణాల వలన రాయితీ విత్తనాలపై రైతులు పెద్దగా ఆసక్తి చూపట్లేదు. సేకరించిన విత్తనాల్లో పెద్ద ఎత్తున సేల్ కాకుండా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడింది. దాంతో ప్రభుత్వం విత్తనాల పంపిణీ గడువును దఫ దఫాలుగా పెంచుతూ వచ్చింది. తొలుత జూన్ 10 ఆఖరు తేదీ అనగా, అనంతరం 15వ తేదీ, 20వ తేదీ అంది. ఇప్పుడు ఈ నెలాఖరు వరకు వ్యవధి ఇచ్చింది. సేకరించిన విత్తనాలు మిగిలిపోతే ప్రభుత్వానికి, ప్రధానంగా ఎపి సీడ్స్‌కు నష్టం వస్తుందని, సేకరణ సమయంలో ఊహించిన విధంగా కమిషన్లు రావన్న ఆందోళనలతో కొంత మంది సతమతమవుతున్నారని సమాచారం.అనంతపురంలో మూడు లక్షల క్వింటాళ్లు సేకరించాలనుకోగా 2.90 లక్షల క్వింటాళ్లు సేకరించారు. వ్యవసాయశాఖ సహాయంతో ఎపి సీడ్స్ 2.4 లక్షల క్వింటాళ్లు సేకరించగా, నేషనల్ సీడ్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌సి) 50 వేల క్వింటాళ్లు సరఫరా చేసింది. ఇప్పటి వరకు 1.8 లక్షల క్వింటాళ్లు పోవడం కనాకష్టమైంది. చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలు ఇంచుమించుగా తలా 50 వేల క్వింటాళ్ల చొప్పున సేకరించగా అక్కడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. మొత్తమ్మీద సేకరించిన నాలుగున్నర లక్షల క్వింటాళ్లలో లక్షన్నర క్వింటాళ్ల వరకు మిగులుతాయంటున్నారు. ఇదిలా ఉండగా ఎలాగైనా మరో 50 వేల క్వింటాళ్లు అమ్మాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఎపి సీడ్స్ సేకరించిన మేరకు విక్రయించి ఎన్ఎస్‌సి సరఫరా చేసిన సుమారు 55 వేల క్వింటాళ్లు సేల్ కాకపోయినా ఫర్వాలేదనే యోచనలో ఉన్నట్లు సమాచారం.

# 347 మండలాల్లో వర్షపాతం తక్కువే

నెల్లూరు, జూన్ 25, (న్యూస్ పల్స్)ఏరువాక పౌర్ణమిని ఖరీఫ్ సేద్యానికి ఆరంభ సూచికంగా తెలుగునాట రైతులు భావిస్తారు. అరకలు పట్టి రైతులు ఉత్సాహంగా ఏరువాక ను సాగించాల్సి ఉండగా ఈ తడవ తొలకరి ప్రారంభంలోనే వర్షాభావం ఏర్పడింది. రాష్ట్ర భూభాగంలో సగానికిపైగా వర్షాభావం నెలకొంది. ఎనిమిది జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురిసింది. నెల్లూరులో అత్యల్ప స్థాయి (60 శాతం పైన లోటు) వర్షపాతం నమోదైంది. ఎపి వ్యాప్తంగా 670 మండలాలుండగా ఏకంగా 347 మండలాల్లో తక్కువ వర్షం పడింది. వాటిలో కూడా 121 మండలాల్లో అత్యల్ప స్థాయి వర్షం రికార్డయింది. 226 మండలాల్లో తక్కువ వర్షం (లోటు 20?59 శాతం) కురిసింది. నాలుగు మండలాల్లో చినుకు పడలేదు. అవి నెల్లూరులోనివే. బోగిలి, మర్రిపాడు, విడవలూరు, కోవూరు మండలాల్లో అసలు చుక్క కూడా పడలేదు. ఇక 319 మండలాల్లో నార్మల్, అంతకంటే ఎక్కువ వర్షం పడింది. రాష్ట్రంలో ఇప్పటికి సగటు నార్మల్ 80.4 మిల్లీమీటర్లు కాగా 69.4 మిమీ పడింది. సాధారణం కంటే 13.7 శాతం తక్కువ. జిల్లాల వారీగా చూస్తే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తక్కువ వర్షం కురిసింది. కృష్ణా, కర్నూలులో సాధారణ స్థాయిలో, అనంతపురం, కడప, చిత్తూరులో నార్మల్ కంటే ఎక్కువ వర్షం పడింది. అయితే జూన్ మొదట్లో ఈ వానలు పడ్డాయి. వారం పది రోజుల నుండి అక్కడ వర్షాలు వెనకపట్టు పట్టాయి. వర్షానికి వర్షానికి మధ్య అంతరం (డ్రైస్పెల్) అంతకంతకూ పెరుగుతోంది. తొలుత పడ్డ వానలకు రైతులు అక్కడక్కడ భూములను సిద్ధం చేశారు. వేరుశనగ, పత్తి, ముందస్తు వరి, కొన్ని మెట్ట పంటలు విత్తారు. చాలా చోట్ల వానలు ముఖం చాటేయడంతో సాగును తాత్కాలికంగా నిలిపేశారు. గోదావరి డెల్టాకు పోలవరం స్పిల్‌వే నుండి ఇటీవలే నీరు వదిలారు. ఆ ప్రాంతంలో రైతులు వరి వరి నారుమళ్లకు సిద్ధమవుతున్నారు. ఇంకా కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేయలేదు. ఈ ఏడాది వర్షాభావంతో పాటు కరోనా రెండవ వేవ్ సమస్య తీవ్రంగా ఉంది. వ్యవసాయ పనులకు కర్ఫ్యూ నుండి మినహాయింపులున్నప్పటికీ, దశలవారీగా కర్ఫ్యూ వేళల్లో సడలింపులిచ్చినప్పటికీ సాగు పనులు సాగట్లేదు.

# 2024 నాటికి ప్రశాంత్ కిషోర్ వ్యూహాలే...

విజయవాడ, జూన్ 25, (న్యూస్ పల్స్)రానున్న ఎన్నికలు జగన్ కు కూడా ప్రతిష్టాత్మకమే. మరోసారి అధికారంలోకి రావాలని జగన్ గట్టిగా భావిస్తున్నారు. ఇందుకోసం సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలుపరుస్తున్నారు. గెలిచిన మరుసటి రోజు నుంచే తాను ఇచ్చిన హామీలతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు క్యాలండర్ ను రూపొందించి మరీ జగన్ లబ్దిదారుల ఖాతాల్లోకి నగదును నేరుగా జమ చేస్తున్నారు. ఇక పేద, మధ్య తరగతి వర్గాలు కూడా జగన్ పాలన పట్ల సంతృప్తికరంగానే ఉన్నాయి.ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా జగన్ నియమించుకున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. 2019 ఎన్నికలు జగన్ కు జీవన్మరణ సమస్య. 2014లో ఎలాంటి వ్యూహకర్త లేకుండానే జగన్ ఎన్నికలకు వెళ్లారు. అయితే అప్పుడు తృటిలో అధికారం చేజారి పోయింది. అధికారంలోకి జగన్ ఎప్పుడూ రాలేడన్న ప్రచారం ఎక్కువగా జరిగింది. దీంతోనే 23 మంది ఎమ్మెల్యేలు పార్టీ నుంచి వెళ్లిపోయారు. ఇంత భారీ సంఖ్యలో ఎమ్మెల్యేలు వెళ్లిపోవడం జగన్ ను కూడా ఆలోచనలో పడేసిందంటారు.అందుకోసమే 2019 ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగన్ ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా నియమించుకున్నారు. జగన్ కష్టం కావచ్చు, ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు కావచ్చు మొత్తం మీద జగన్ కు బంపర్ మెజారిటీని తెచ్చిపెట్టాయి. జగన్ కూడా ఇంతటి విజయాన్ని ఊహించి ఉండకపోవచ్చు. అయితే ఈ విజయం మొత్తాన్ని విపక్షాలు ప్రశాంత్ కిషోర్ ఖాతాలోనే వేశాయి. అది జగన్ కు నచ్చడం లేదంటారు. తాను 3600 కిలోమీటర్ల పాదయాత్ర చేసి పార్టీకి గెలుపు సాధించిపెడితే దానిని పీకే ఖాతాలో వేయడాన్ని జగన్ ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు.ఇది తన వ్యక్తిగత ఇమేజ్ కే ఇబ్బంది అని జగన్ భావిస్తున్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో వ్యూహకర్త లేకుండానే బరిలోకి దిగాలని జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. ప్రశాంత్ కిషోర్ ఎటూ ఎన్నికల వ్యూహకర్తగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఇక ఆయనకు దూరంగా ఉండటం మేలని జగన్ భావిస్తున్నారు. పీకేతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని జగన్ ఇప్పటికే సీనియర్ నేతలను ఆదేశించినట్లు తెలిసింది. పీకేతో భవిష్యత్ లో జాతీయ స్థాయిలోనూ ఇబ్బందులు ఎదురవుతాయని జగన్ భావిస్తున్నారు. తన సంక్షేమ పథకాలే తనను వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తాయన్న నమ్మకంతో ఉన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో వ్యూహకర్త జగనేనన్న టాక్ పార్టీ లో బలంగా విన్పిస్తుంది.

# కాంట్రాక్టు ఆర్టీసీ ఉద్యోగుల నిలువు దోపిడి

ఒంగోలు, జూన్ 25, (న్యూస్ పల్స్)ఆర్‌టిసిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి దినదిన గండంతో దయనీయంగా మారింది. ఎప్పుడు విధుల్లోకి తీసుకుంటారో... ఎప్పుడు వద్దంటారో... అని కాంట్రాక్ట్ ఏజెన్సీల కింద వెట్టి చాకిరికి మారుపేరుగా మారుతున్నారు. ఎపిఎస్ ఆర్‌టిసి ఉద్యోగులను మొత్తం ప్రభుత్వంలో విలీనం చేసి, ప్రజారవాణా శాఖగా మారి, ఉద్యోగులంతా ప్రభుత్వ ఉద్యోగులుగా మారినా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు మాత్రం ఇప్పటికీ కాంట్రాక్ట్ ఏజెన్సీల కింద నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తే తమజీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశించిన ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నిరాశే మిగిలింది. కోవిడ్ లాక్‌డౌన్ ప్రటించకముందు 2020 మార్చి దాకా ఆర్‌టిసిలో 7500 మంది వరకు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉండే వారు. కోవిడ్ తగ్గాక జూన్ నుంచి పూర్తిస్థాయిలో ఆర్‌టిసి సర్వీసులను నడిపినా కేవలం 4000 మందిని మాత్రమే విధుల్లోకి తీసుకొని మిగిలిన సిబ్బందిని రోడ్లుమీదే వదిలేశారు. రెండోవేవ్‌లో సర్వీసుల సంఖ్య కుదింపు పేరుతో ఆ 4000 అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని కూడా విధులకు దూరంగా పెట్టారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్‌లో విలీనం చేయాలని, విధుల్లోకి తీసుకోకపోవడం వల్ల వారి దయనీయమైన దుస్థితిపై ఇటీవల ఆర్‌టిసి ఎమ్‌డి దృష్టికి తీసుకెళ్లడంతో మళ్లీ అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు విడుదలయ్యాయి. కోవిడ్ రెండోవేవ్‌లో కూడా పూర్తిస్థాయిలో బస్సులు తిరిగే పరిస్థితి లేనందున 50 శాతం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల పట్ల అవుట్‌సోర్సింగ్ సిబ్బంది హతాశులయ్యారు. ఇప్పుడున్న ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో మరికొంత మందిని ప్రభుత్వం ఇళ్లకు పంపేలా వ్యవహరిస్తోందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు బయట కాంట్రాక్టర్ కింద ఉండరాదనే లక్ష్యంతో ఏర్పాటుచేసిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో అన్ని ప్రభుత్వ శాఖల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు విలీనం కాగా, ఆర్‌టిసిలో మాత్రం ఇంకా ప్రైవేట్ కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాల కిందే పనిచేయాల్సిన పరిస్థితి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమను ఆప్కాస్‌లో విలీనం చేయాలని కోరుతున్నా... ఆర్‌టిసి యాజమాన్యం మాత్రం ప్రైవేట్ ఏజెన్సీల కిందే మిగిలిపోయారు.అయితే ఆర్‌టిసిలోని ఓ కీలక అధికారి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆప్కాస్‌లో విలీనం కాకుండా మోకాలొడ్డుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వం జోక్యం చేసుకొని మొత్తం 7500 మంది ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్‌లో విలీనం చేయాలని, విధుల్లోకి తీసుకోవాలని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.నూర్‌మహ్మద్ కోరారు.

# రఘురామరాజుకు ఉలిక్కిపడుతున్న వైసీపీ

న్యూఢిల్లీ, జూన్ 25, (న్యూస్ పల్స్)ఎంపీ రఘురామ కృష్ణరాజు వ్యవహారం ప్రభుత్వానికి ప్రత్యేకించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తలపోటుగా మారింది. ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ కంటే ఎక్కువగానే తన పార్టీ అధినేతపై రఘురామ పెద్ద ఎత్తున పోరాటం సాగిస్తున్నారు. నిరంతరం విసిగించడమే కాదు, న్యాయపరంగా, చట్టపరంగా, పాలనపరంగా సవాల్ విసురుతున్నారు. అంతిమంగా ఆయన సాధించిందేమీ ఉండకపోవచ్చు. కానీ నిరంతరం ముఖ్యమంత్రిని చికాకు పరుస్తూ, ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ , ప్రజల్లో పలచన చేయడమే లక్ష్యం. ఈ మేరకు కొంతవరకూ సక్సెస్ సాధించాడనే చెప్పాలి. రఘురామకృష్ణరాజు పేరు చెబితే వైసీపీ వర్గాలు ఉలిక్కిపడుతున్నాయి. ఢిల్లీ స్థాయిలో ఆయన చక్రం తిప్పుతున్నారు. మిగిలిన పార్టీ ఎంపీలు నిస్సహాయంగా చేతులెత్తేశారు. తొలి దశలో విరుచుకుపడిన మంత్రులు మౌనం దాల్చారు. మొత్తమ్మీద మొదటి ఘట్టంలో ప్రభుత్వంపై చేయి సాధించాడు. సుప్రీం కోర్టు తనపై విధించిన ఆంక్షలను సైతం తనకు అనుకూలంగా మలచుకుని మరీ చెలరేగిపోతున్నాడాయన. అవే ఆంక్షలు ఇప్పుడు ప్రభుత్వానికి ముందరికాళ్లకు బంధం వేశాయి.ఈ అసహాయతను ఆసరాగా చేసుకంటూ, ప్రభుత్వాన్ని, ఎంపీలను, వైసీపీ నాయకులను కావాలని రెచ్చగొడుతున్నాడు రఘురామకృష్ణరాజు.వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక రకాలు వాగ్దానాలు చేసింది. అందులో నవరత్నాల పేరిట చాలా వరకూ అమలు చేసింది. కానీ ఆచరణలోకి తేవడంలో ఆర్థికంగా సాధ్యం కానివి చాలా ఉన్నాయి. మద్యనిషేధం, ఉద్యోగ ఖాళీల భర్తీ వంటివి ఇందుకు పెద్ద ఉదాహరణలు. మద్యనిషేధం అమలు చేస్తే ప్రభుత్వ ఖజానా వెలవెల బోతుంది. కనీసం జీతాలకు కూడా డబ్బులు లేక ప్రభుత్వం పడకేస్తుంది. సంక్షేమ పథకాలకు చాప చుట్టేయాలి. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో లక్షా పాతికవేల వరకూ ఖాళీ లుంటాయని అంచనా. అవన్నీ పూర్తి స్థాయి ఉద్యోగులతో భర్తీ చేస్తే ఏటా అ?యిదు వేల కోట్ల రూపాయల వరకూ అదనపు బారం ప్రభుత్వంపై ఫడుతుంది. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జాబ్ కాలెండర్ లో ఆరులక్షల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చూపించింది. అందులో అయిదు లక్షల పైగా ఉద్యోగాలు నామమాత్రమైనవి. దిగువస్థాయి ఉద్యోగాలే. గ్రామవాలంటీర్లు నెలవారీ అయిదువేలకు పనిచేసే స్వచ్ఛంద బృందం. సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు కూడా నెలవారీ 15వేల రూపాయలే. ఇక 50 వేల ఉద్యోగులు ఆర్టీసీ లో ఇది వరకే ఉపాధి పొందుతున్నారు. వారిని ప్రభుత్వ ఖాతాలో చూపించారు. మిగిలినవి కూడా కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ మాత్రమే ఎక్కువ. అందువల్ల ప్రభుత్వ వాదన డొల్లగా తేలిపోతోంది. ఆయా లోపాలను పట్టుకుని నిరంతరం ముఖ్యమంత్రికి లేఖలు రాయడం ద్వారా రఘురామకృష్ణరాజు వేధిస్తున్నారు. మీడియా పెద్ద ఎత్తున ప్రచారం ఇస్తోంది. మద్యనిషేధాన్ని గట్టిగా డిమాండ్ చేస్తూ నాటి వాగ్దానాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు.తనపై మోపిన రాజద్రోహం , సీఐడీ కస్టడీలో తనపై భౌతికంగా దాడి చేశారనే కేసులను సుప్రీం కోర్టుకు తీసుకెళ్లారు రఘురామకృష్ణరాజు. ఒకవేళ పోలీసుల అనుచిత ప్రవర్తన, అక్రమ కేసు రుజువైతే ప్రభుత్వానికి తీవ్రంగానే మందలింపులు తప్పవు. బాధ్యులపై సుప్రీం కోర్టు చర్యలు తీసుకోవచ్చు. కేసు తేలేవరకూ ఎటువంటి వ్యాఖ్యలు చేయవద్దని రఘురామకృష్ణరాజుకు సుప్రీం కోర్టు ఆంక్షలు విధించింది. పరోక్షంగా ప్రభుత్వానికి, వైసీపీ నాయకులకు కూడా ఈ ఆంక్షలు వర్తిస్తాయి. రఘురామ పై వారు పరుషంగా మాట్లాడకూడదు. ఒకవేళ మాట్లాడితే సుప్రీం కోర్టు దృష్టికి రఘురామకృష్ణరాజు తీసుకెళ్లవచ్చు. అది ప్రభుత్వానికి , వైసీపీకి ఇబ్బందికరం. దానిని ఆసరా చేసుకుంటూ కేసు గురించి మాట్లాడకుండా ప్రభుత్వాన్ని ఎన్నికల హామీలపై ప్రశ్నిస్తూ రోడ్డుపైన నిలబెట్టాలని చూస్తున్నారు సదరు ఎంపీ. వైసీపీ ఎటూ స్పందించలేని స్థితిని కల్పిస్తోంది.ప్రతి పార్లమెంటు సభ్యునికి ప్రజాప్రతినిధిగా విశేషమైన రక్షణ ఉంటుంది. తనను వేధిస్తూ. అక్రమ కేసుల ద్వారా తన ప్రివిలేజెస్ కు రాష్ట్ర ప్రభుత్వం భంగం కలిగించిందని లోక్ సభ స్పీకర్ తో పాటు అన్ని పార్టీలకు రఘురామకృష్ణరాజు లేఖలు రాశారు. రానున్న సమావేశాల్లో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేసేందుకూ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈవిషయంలో పార్టీలకు అతీతంగా ఎంపీలు రఘురామకృష్ణరాజుకు మద్దతుగా నిలుస్తున్నారు. ఎంపీని పోలీసులు కొట్టడమనే అంశంపై పార్లమెంటు సభ్యులు తీవ్రంగా స్పందిస్తున్నారు. వైసీపీకి ఇది చాలా ఇబ్బందికరంగా మారింది. రఘురామకృష్ణరాజు ప్రచారాన్ని కౌంటర్ చేయడమెలాగో తెలియక తలలు పట్టుకుంటున్నారు. వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్నట్లుగా ఉంది. పార్టీ నుంచి ఒకవైపు ఒత్తిడి వస్తోంది. వచ్చే సమావేశాల్లోపు ఆయన సభ్యత్వంపై వేటు వేయిస్తే మాత్రమే ఈ గండం నుంచి గట్టెక్కగలమని ఎంపీలు చెబుతున్నారు. విజయసాయి రెడ్డి వంటి వారు రఘురామకృష్ణరాజు విషయంలో సైలెంట్ అయిపోయారు. బహిరంగంగా మాట్లాడకపోవడమే కాదు, మిగిలిన ఎంపీలకు ఏం చేయాలో దిశానిర్దేశం కూడా చేయలేకపోతున్నారు. ఇప్పటికే శాసన సభ తీర్మానం చేసిన మండలి రద్దును వెంటనే చేయాలని, అందుకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని కేంద్రాన్ని కోరుతూ మరో ఉద్యమం మొదలు పెట్టారు ఎంపీ. నిజానికి మండలి రద్దుపై ప్రభుత్వం వెనక్కి వెళ్లిపోయింది. కానీ శాసనసభ ఆమోదించిన తీర్మానం కేంద్రం వద్ద ఉంది. ఒకవేళ వద్దని అధికారికంగా కోరాలంటే మరోసారి అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపవలసి ఉంటుంది. లేకపోతే మండలి రద్దు చేయాలా? వద్దా? అన్న అంశం కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది.ఇంత చేసిన తర్వాత రఘురామకృష్ణరాజు సాధించేదేమిటనే ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. ప్రభుత్వం, పార్టీ రెండూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చుట్టూనే కేంద్రీకృతమై ఉంటాయి. ఆయనకు పోరాటం కొత్తకాదు. అనేక రకాల కేసులను ప్రతిపక్షంలో ఎదుర్కొన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత కూడా న్యాయస్తానాలు, రాజ్యాంగ వ్యవస్థలతో నేరుగానే ఢీకొట్టారు. అందువల్ల రఘురామకృష్ణరాజు వల్ల చట్టపరంగా, న్యాయపరంగా ఎదురయ్యే సమస్యలపై జగన్ పెద్దగా పట్టించుకొనే ప్రసక్తి లేదు. కానీ ప్రజాక్షేత్రంలో తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లేవిధంగా రఘురామ వెలికి తీస్తున్న అంశాలు మాత్రం ఇబ్బంది పెడుతున్నాయి. ముఖ్యమంత్రి సతీమణి వాటాదారుగా ఉన్న సరస్వతి పవర్ కు సున్నం రాయి లీజులపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రఘురామకృష్ణరాజు హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే సీబీఐ కోర్టులో జగన్ మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కేసు వేశారు. ఇవన్నీ వ్యక్తిగతంగా జగన్ మోహన్ రెడ్డిని కించపరిచే అంశాలే.

## వన్ టౌన్ హాల్ కు కొత్త హంగులు

విశాఖపట్నం జూన్ 25, (న్యూస్ పల్స్) చెదలు పెడుతున్న చరిత్రకు విశాఖ అధికారులు మెరుగులు అద్దారు.కాలగర్భంలో కలిపోతూ .. రాజసాన్ని కోల్పోయేస్థి తిలో ఉన్న ప్రసిద్ధి చెందిన నిర్మాణా లు ... మళ్లీ పూర్వవైభవంతో రాజసా న్ని ప్రదర్శిస్తున్నాయి.ఏళ్ల చరిత్ర కలిగిన కట్టడాల విశిష్టను భావి తరాలకు తెలియచేసేలా అధికారుల చేసిన కృషి విశాఖ ప్రజల ప్రసంసలు అందుకుంటోంది.గతమెంతో ఘన కీర్తి కలిగి ... ఆదరణ లేక అడ్రస్ గల్లంతైన విశాఖ వన్ టౌన్ హాల్ ఇప్పుడు సరికొత్త హంగులతో దేదివ్యమాసంగా కాంతులీడుతోంది.స్వాతంత్ర్య ఉద్యమంలో విశాఖ టౌన్ హాల్ ప్రముఖ పాత్ర పోషిం చింది.స్వేచ్ఛ కోసం సాగిన సాయుధ పోరాటాల సమావేశాలకు ఈ టౌన్ హాల్ వేదికైంది.అప్పట్లో మహాత్మాగాం ధీ అధ్యక్షతన ఇక్కడ సభలు సమావే శాలు జరిగాయని చరిత్ర చెబుతోంది. అలాంటి విశిష్టత కలిగిన టౌన్ రాజసాన్ని కోల్పోయి ఆదరణ లేక ఎండమావిగా మారిపోయింది. ఒక్క సారి చరిత్రను విశ్లేషిస్తే ఈ ప్రాంతానికి బ్రిటిష్ కాలంలో రూపుదిద్దు కున్న ఈ అపురూపమైన కట్టడాలకు దాదాపుగా 300 ఏళ్ల చరిత్ర ఉందని తెలుస్తోంది. ఈ టౌన్ హాల్ వేదికకగా స్వాతంత్ర్య సమయంలో కీలక సమావేశాలు జరిగినట్లుగా చరిత్ర ఘోషిస్తోంది. అప్పట్లో వైజాగ్ పటంగా పిలిచే ఈ ప్రాంతంలో ఈ టౌన్ హాల్ ను 1904తో నిర్మించారు.1903 నుంచి బ్రిటీష్ వాళ్లు చేపట్టిన నిర్మాణాల్లో ఈ టౌన్ హాల్ ప్రసిద్ధి చెందింది.తెల్లదొరలను తిరిమికొట్టేలా ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి .. తెలుగు జాతి ఔనత్యాన్ని , పౌరుషాన్ని ఎలుగెత్తి చాటిన మహనీయుల రాకతో ఈ టౌన్ హాల్ కు చరిత్రలో ఒ అధ్యయమనే లిఖించబడి నేటికీ అలనాటి జాతి సమగ్రతకు,ఔక్యత కోసం జరిగిన పోరాట సమయంలో ఈ టౌన్ హాల్ వేదిక కావడం విశాఖ ప్రత్యేక గుర్తిం పును సాదించింది.ఇదే టౌన్ హాల్ వేదికకగా పలు చిత్రాలు నిర్మాణాలు కూడా జరిగాయి. హాస్యనటుడు రాజేంధ్రప్రసాద్ చిత్ర నిర్మాణం కూడా ఇక్కడే జరిగి సినీ రంగంలోనూ ప్రత్యేక గుర్తింపును చాటుకుంది ఈ టౌన్ హాల్.విశాఖపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ప్రభుత్వం ఈ టౌన్ హాల్ ను 3 కోట్ల రూపాయల నిదులతో అభివృద్ధి చేసింది.అయితే చారిత్రాత్మక ప్రదేశాల విశిష్టత మరుగుడ పడుతున్న తరుణంలో వీటికి పునరుద్దరించేలా అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించి ఠీవిని రాజసాన్ని ప్రదర్శిస్తున్నాయి.

## వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ

గుంటూరు జూన్ 25, (న్యూస్ పల్స్)నరసరావుపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ భవనాన్ని ఈరోజు నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసన సభ్యుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ సువిశాలమైన ప్రాంగణంలో అన్ని హంగులతో కార్యాలయాన్ని నిర్మించటం హర్షణీయమని అన్నారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటైన ఈ కార్యాలయం పన్నుచెల్లింపుదారులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. బిజినెస్ పీపుల్స్కి ఉపయోగపడేలా నెలకు ఒకసారి వర్క్ షాప్లు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచినప్పడే కొత్త కార్యాలయ నిర్మాణం వల్ల ప్రజలకు ఉపయోగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కమిషనర్ ( రాష్ట్ర పన్నులు) పియుష్ కుమార్, సంయుక్త కమిషనర్ కిరణ్ చౌదరి, ఉప కమిషనర్లు నాగజ్యోతి, మురళి కృష్ణ, సహాయ కమిషనర్ ముత్యాలరావు, జాయింట్ కమిషనర్ ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు సేవ చేస్తాను

తిరుమలజూన్ 25, (న్యూస్ పల్స్)తెలుగు ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నట్లు మహారాష్ట్రలోని అమరావతి ఎంపీ, సినీనటి నవనీత్కౌర్ అన్నారు. తెలుగు ప్రజల వల్లే తనకు పేరొచ్చిం దని చెప్పారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన ఎన్నిక వ్యవహారంలో బాంబే హైకోర్టు ఆదేశాల పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో శ్రీవారిని దర్శించుకున్నట్లు నవనీత్ కౌర్ చెప్పా రు. తెలుగు రాష్ట్రాల్లోని రైతులు, మహిళలు, యువతకు సహాయం చేస్తానన్నారు. దేశంలో కరోనా ప్రభావం తగ్గి ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులునవనీత్కౌర్తో పాటు పలువురు ప్రముఖులు శ్రీవారిని దర్శించుకు న్నారు. ఈ ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామ సుబ్రమణియన్, ఏపీ మంత్రి వేణుగోపాలకృష్ణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి,టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ స్వామివారిని దర్శించుకు న్నారు. ప్రముఖులకు టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం అందించా రు. ఆ తర్వాత అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వ్యవసాయ బయోలాజికల్ కంట్రోల్ ల్యాబ్ కు శంకుస్థాపన

శ్రీకాకుళం జూన్ 25, (న్యూస్ పల్స్)శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో వ్య వసాయ బయోలాజికల్ కంట్రోల్ ల్యాబ్ కు శాసనసభాపతి తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేసారు. వ్యవసాయ బయోలాజికల్ కంట్రోల్ ల్యాబ్ తో పాటు ఆమదాలవలస మున్సిపాలిటీకి సరఫరా చేసే త్రాగునీటి పైపు లైన్ కు కుడా అయన శంకుస్థాపన చేసారు. ఆమదాలవలస మార్కెట్ యార్డ్ లో 1.37 కోట్ల వ్యయంతో వ్యవసాయ బయోలాజికల్ కంట్రోల్ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తున్నారు. దీనిని పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ నిర్మించనుంది. మున్సిపాలిటీ కి త్రాగు నీరు అందించే ప్రధాన పైపులైన్ ను దండ్రాసి మెట్ట నుండి రైల్వే గేట్ వరకు సుమారు రూ. 65 లక్షల వ్యయంతో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసన సభాపతి సీతారాం మాట్లాడుతూ ఆమదాలవలసలో ఏర్పాటు చేస్తున్న లాబ్ వలన ఉత్తరాంధ్ర మూడు జిల్లాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ల్యాబ్ ద్వారా తయారైన జీవ రసాయన ఎరువులు వినియోగించడం వలన భూసారాన్ని కాపాడటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జీవ రసాయన ద్వారా పంట దిగుబడి పెరుగుతుందని, భూమాతను పరిరక్షించుకుని పది కాలాల పాటు పంటలను వేసుకోవచ్చని ఆయన వివరించారు. పూర్తిగా పర్యావరణ హిత ఎరువులను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ల్యాబ్ ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ల్యాబ్ ద్వారా తయారైన జీవరసాయనాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

## మన ఊరి బడిని కాపాడుకుందాం

**డోన్ యూ టి ఎఫ్..**

డోన్ మన ఊరి బడిని కాపాడుకుందాం అని యూటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వెంకట సుబ్బారెడ్డి అన్నారు, స్థానిక పాత పేట లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశము ను డోన్ యూ టి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈ సందర్భంగా వెంకట మాట్లాడుతూ సుబ్బారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్ 172 ప్రకారం మన ఊరిలో 1 నుండి 5 వ తరగతి వరకు కొనసాగుతున్న బడి కనుమరుగయ్యే అవకాశం ఉందని కనుక మన ఊరి బడిని మనం కాపాడుకొని నిలబెట్టుకోవాలని రాష్ట్ర కౌన్సిలర్ వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు, గత రెండు సంవత్సరాలుగా మన బడిలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు.నాడు నేడు పనులతో బడులు చూడముచ్చటగా మారాయని,విద్యా కానుకగా బడి సంచిలో పిల్లలకు కావాల్సినవన్నీ ఇచ్చారని ,పిల్లల్ని బడికి పంపుతున్నందుకు తల్లికి 15000 రూపాయలు అమ్మ ఒడి కింద ఇచ్చారని అన్నారు.దీంతో బడిలో పిల్లలు బాగా పెరిగారని,ఇప్పుడు ప్రభుత్వం ఎల్ కే జి,యు కే జి చదువులు కూడా ప్రాథమిక విద్య లోకి తెస్తున్నారని దీనివల్ల మన బడి మరింత బలపడుతుందని కానీ మన ప్రాథమిక పాఠశాల నుండి 3,4,5 తరగతుల పిల్లల్ని దూరంగా ఉండే ఉన్నత పాఠశాలకు పంపుతామని అంటున్నారని అన్నారు.ఈ విధంగా చేయడం వల్ల డ్రాప్ అవుట్ పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. కావున ప్రాథమిక తరగతులను విద్యా సంస్కరణలు పేరిట విభజించ వద్దు అని డిమాండ్ చేశారు.ఊరి బడిని మనమే కాపాడుకుందాం అంటూ తల్లిదండ్రులతో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్. జిల్లా కౌన్సిలర్ లక్ష్మి కాంత రెడ్డి, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయాలి: అజిత్ దోవల్



న్యూఢిల్లీ: పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్లను కట్టడి చేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పిలుపునిచ్చారు. తజికిస్తాన్ రాజధాని డషంబేలో ఎనిమిది దేశాల షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీఓ) సదస్సుకు దోవల్ హాజరయ్యారు. ఉగ్రవాద సంస్థలు, వ్యక్తులపై ఐక్యరాజ్యసమితి విధించిన ఆంక్షలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక సాయం అందకుండా దీటుగా ఎదుర్కోవాలన్నారు. అందుకోసం ఎస్సీవో, యాంటీ టెర్రర్ వాచ్డాగ్ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదరాలని సూచించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఖండించాలన్న దోవల్.. ఉగ్రవాద దాడుల బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారత్లో తరచూ దాడులకు పాల్పడే లష్కరే తోయిబా, జైషే మహమ్మద్లను కట్టడి చేయడానికి దోవల్ ఒక కార్యాచరణను ప్రతిపాదించినట్టుగా ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## రెండు రోజులపాటు వర్షాలు?

అమరావతి, జూన్ 25: ఉపరితల ద్రోణి కారణంగా ఆంధ్రప్రదేశ్లో ఈరోజు నుంచి రాగల మూడురోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర, దక్షిణ కోస్తా ఆంధ్ర,యానాం, రాయలసీమలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఝార్ఖండ్ ప్రాంతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ఒడిశా మీదుగా ఆంధ్రప్రదేశ్ వరకు 1.5 కిమీల ఎత్తు వరకు ఉపరితల ద్రోణిగా ఏర్పడింది. దీని ప్రభావంతో ఇవాల్టి నుంచి ఉత్తర, దక్షిణ కోస్తా ఆంధ్రా, యానాంలో ఉరుములు, మెరుపులు తోపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు, రాయలసీమలో రేపటినుంచి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొన్నారు.



## ఢిల్లీ ప్రభుత్వం తప్పుడు లెక్కలు.. 4 రెట్లు ఎక్కువ ఆక్సిజన్ డిమాండ్



న్యూఢిల్లీ: కరోనా రెండో వేవ్ సమయంలో ఢిల్లీ ప్రభుత్వం తమకు అవసరమైనదాని కంటే నాలుగు రెట్లు ఎక్కువ ఆక్సిజన్ డిమాండ్ చేసిందని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ఆడిట్ కమిటీ స్పష్టం చేసింది. ఏప్రిల్, మే నెలల్లో ఢిల్లీలో భారీగా కేసులు నమోదైనప్పుడు ఆక్సిజన్ అందక ఎంతో మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయంలో కేజ్రీవాల్ ప్రభుత్వం, కేంద్రం మధ్య మాటల యుద్ధం నడిచింది. అప్పుడు ఢిల్లీ హైకోర్టు జోక్యంతో ఇతర రాష్ట్రాలకు సరఫరాను తగ్గించి ఢిల్లీకి ఎక్కువ ఆక్సిజన్ను పంపింది కేంద్ర ప్రభుత్వం.కానీ తాజాగా ఆడిట్ కమిటీ రిపోర్ట్ మాత్రం ఢిల్లీ ప్రభుత్వ తీరును తప్పుబట్టేలా ఉంది. ఆ సమయంలో ఢిల్లీకి 300 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ అవసరం ఉండగా.. కేజ్రీవాల్ ప్రభుత్వం మాత్రం 1200 మెట్రిక్ టన్నులు డిమాండ్ చేసిందని తేల్చింది. ఢిల్లీ వల్ల 12 రాష్ట్రాల్లో తీవ్రమైన ఆక్సిజన్ కొరత ఏర్పడిందని స్పష్టం చేసింది. మే 13వ తేదీన కూడా ఢిల్లీలోని ఎల్ఎన్జేపీ, ఎయిమ్స్లాంటి ప్రభుత్వ దవాఖానాలతోపాటు వివిధ ప్రైవేటు హాస్పిటల్స్లో సరిపడా ఆక్సిజన్ ఉన్నందుకే ఆక్సిజన్ ట్యాంకర్లు లోడ్ ఖాళీ చేయలేదని తెలిపింది.ఏప్రిల్ 29 నుంచి మే 10 మధ్య ఢిల్లీలో ఆక్సిజన్ వినియోగ లెక్కలను సవరించాలని, కొన్ని హాస్పిటల్స్ వీటిలో భారీ తప్పిదాలు చేశాయని కమిటీ తేల్చి చెప్పింది. నిజానికి హాస్పిటల్స్ 1140 మెట్రిక్ టన్నులు వినియోగించినట్లు చెప్పగా.. లెక్క సరిచేసిన తర్వాత అది 209 మెట్రిక్ టన్నులుగా తేలిందని తెలిపింది. డిమాండ్ను సరిగా లెక్కించలేక ఢిల్లీ ప్రభుత్వం ఇలా అవసరం ఉన్నదాని కంటే ఎంతో ఎక్కువ ఆక్సిజన్ అడిగిందని కమిటీ తేల్చి చెప్పింది.

## కొత్తగా ఏర్పాటుచేసిన లాకర్లు పరిశీలించిన ట్రస్టుబోర్డు సభ్యులు, అధికారులు

విశాఖపట్నంజూన్ 25, (న్యూస్ పల్స్) సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవాలయం ఈఓ ఆదేశాల మేరకు ఆలయంలోపలకు స్టాఫ్ మొబైల్స్ నిషేధించి ... వారికి గాలిగోపురం పక్కన ప్రత్యేకంగా లాకర్ సదుపాయం కల్పించారు. అర్చకులు ఇతర సిబ్బంది ... ఈ లాకర్ సదుపాయం వినియోగించుకుని బ్యాగులు, మొబైల్ ఫోన్లు అందులోనే పెట్టుకోవాలని ఈఓ సూర్యకళ కోరారు. ఎవరి లాకర్ కు వారు తాళం వేసుకోవచ్చున్నారు. భక్తులుకూడా తమ మొబైల్స్ , బ్యాగులు ఉంచేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవాలయం లాగే... సింహాచలం దేవస్థానంలోనూ సెల్ ఫోన్లు అనుమతించబోమని ... ఎవరూ వీడియోలు తీసి మార్ఫింగులు చేయడానికి వీల్లేదన్నారు. దేవస్థానం సిబ్బందికోసం గాలిగోపురం పక్కన ఏర్పాటుచేసిన లాకర్లను ట్రస్టు బోర్డు సభ్యులు దినేష్ రాజు, సూరిశెట్టి సూరిబాబు, దాడి దేవి పరిశీలించి... ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. మార్ఫింగ్ వీడియో ఘటన వల్ల ఇబ్బందిపడ్డా... ఈఓ సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టడం సంతోషకరమన్నారు. ఏఈఓలు రమణమూర్తి, ఆనంద కుమార్ ... లాకర్లను చెక్ చేశారు.

## కరోనాపై అవగాహన కలిగి, భయాందోళనలు విడనాడాలి

**ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కోట సునీల్ కుమార్**

నెల్లూరు శుక్రవారం నెల్లూరు ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం, ఆనందయ్య మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సునీల్ కుమార్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ నేపథ్యంలో సామాన్య ప్రజలతో పాటు, ధన, కనక ,వస్తు, వాహన, బుద్ధి బలము కలవారు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ మానసిక ధైర్యం కలిగి ఉండాలన్నారు. కరోనా వ్యాధి నివారణకు , వ్యాధిని రోగ నిరోధక శక్తిని పెంచే ఔషధాల అవసరం ఎంతో ఉందన్నారు. ఈ క్రమంలో తమ వంతు బాధ్యతగా జర్నలిస్టు మిత్రులకు అవి అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు .ప్రపంచవ్యాప్తంగా కరోనా విజృంభిస్తున్న తరుణంలో రోగనిరోధకశక్తిని పెంచుకోవాలని ఆయన సూచించారు .తాము ఎలాంటి ధనమును ఆశించడం లేదని వస్తువులు ఎవరైనా ఇస్తే, తగిన మందు తయారు చేసి ఇవ్వగలం అన్నారు .కరోనా ఉధృతం పెరిగే అవకాశాలున్నాయని, దాని నిరోధించేందుకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు . ప్రస్తుత తరుణంలో ఎవ్వరు తయారుచేసినా, మందుపేరు ఆనందయ్య మ0దుగానే మిగిలిపోతుందన్నారు .ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాశ్ జిల్లా అధ్యక్షుడు వి. వెంకటేశ్వర్లు కోట సునీల్కుమార్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రి ముందు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు నిరసన

విశాఖపట్నం రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు (నర్సింగ్ ఆఫీసర్లు) రెగ్యులర్ చేయాలని, అందరికి 34 వేలు వేతనం, 35 క్యాజువల్ లీవులు అమలు చేయాలని, కోవిడ్ సోకిన వారికి 21 లీవులు అమలు, కోవిడ్ విధులలో ఉన్నవారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వివిధ విభాగలలోని వారికి వేతన బకాయిల చెల్లింపు తదితర సమస్యల పరిస్కారం కోరుతూ పాడేరు జిల్లా ఆసుపత్రి వద్ద 2 వరోజు నిరసన తెలిపారు. ఈ నెల కాలంలో మరణించిన 20 మంది కాంట్రాక్టు నర్సులు చనిపోయారు,రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగుల కు బీమా సౌకర్యం కల్పించారు.కాంట్రాక్టు ఉద్యోగులు కోవిడ్ తో చనిపోయిన ఎటువంటి బీమా సౌకర్యం లేదు కావున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు నేటికి 2 సంవత్సరాలు గడిచినా పర్మినెంట్ చేయలేదు.ఆసుపత్రి సూపరండెంట్ కి వినతి పత్రం సమర్పించారు.సమస్యలు పరిష్కరించక పోతే జూన్ 28 న సమ్మె నిర్వహిస్తామని నినదించారు.. ఈ కార్యక్రమంలో అప్పలనరస,స్వామి, యేలీషా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు. తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ కార్మికులను అమూల్ డైరీలో కొనసాగించాలి

ఏలూరు జూన్ 25 పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమల మండలం జి.కొత్తపల్లిలో విజయడైరీ కార్మికులు ధర్నా చేస్తున్నారు. విజయ డైరీ కార్మికులను అమూల్ డైరీలో కొనసాగించాలని కోరుతూ గత నాలుగు రోజులుగా కార్మికులు ఆందోళనకు దిగారు. కార్మికులు చేస్తున్న ధర్నాకు గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ నాయకులు రేగంటి రాంబాబు సంఘీభావం తెలిపారు. కార్మికులకు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకొని విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర మాట్లాడుతూ... ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి విజయ డైరీలో పనిచేస్తున్న 90 మంది కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. వారిని ఈ నెల 30 తర్వాత విధుల నుంచి తొలగిస్తున్నామని నోటీసు ఇవ్వడం దారుణమని

### జి.కొత్తపల్లిలో విజయడైరీ కార్మికులు ధర్నా

మండిపడ్డారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఎంతో మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఉన్న ఉద్యోగస్తులను తొలగించడమేమిటని ప్రశ్నించారు. అంతేకాక మొన్న జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఆర్టీసీ కార్మికులను, వాలంటీర్లను ఉద్యోగులుగా చూపడం దారుణమన్నారు. జి కొత్తపల్లి విజయ డైరీలో పనిచేస్తున్న 90 మందిని తొలగిస్తే వారి కుటుంబ సభ్యులతో కలిపి సుమారు 400 మంది రోడ్డున పడతారని తెలిపారు. కార్మికులకు ఇచ్చిన నోటీసును వెనక్కి తీసుకుని వారిని విధుల్లోకి తీసుకోవాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రైజింగ్ లో హైదరాబాద్ రియల్



హైదారాబాద్, జూన్ 25, (న్యూస్ పల్స్)ఏప్రిల్??జూన్ 2021? మధ్య కాలంలో దేశంలోని ఏడు ప్రధాన సిటీలలో ఇండ్ల అమ్మకాలు అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 93 శాతం పెరిగాయి. కాకపోతే, జనవరి?మార్చి క్వార్టర్?తో పోలిస్తే మాత్రం ఈ అమ్మకాలు 58 శాతం పడిపోయాయి. కరోనా సెకండ్?వేవ్? ఎఫెక్ట్?తో తాజా క్వార్టర్లో సేల్స్? తగ్గాయని ప్రోపర్టీ కన్సల్టెంట్? అనరాక్? వెల్లడించింది. ఢిల్లీ?ఎన్?సీఆర్?, ముంబై మెట్రోపాలిటన్? రీజియన్? (ఎంఎంఆర్), చెన్నై, కోల్?కత, బెంగళూరు, హైదరాబాద్?, పుణె సిటీలలో మొత్తం 24,570 హౌసింగ్? యూనిట్లు అమ్ముడయినట్లు తెలిపింది. కిందటేడాది ఏప్రిల్??జూన్? మధ్యలో 12,740 రెసిడెన్షియల్? హౌసింగ్? యూనిట్లు సేలవగా, ఈ ఏడాది మార్చితో ముగిసిన క్వార్టర్లో 58,290 హౌసింగ్? యూనిట్లు అమ్ముడుపోయాయని అనరాక్? ఈ రిపోర్టులో పేర్కొంది. ఈ క్వార్టర్? ఇంకా పూర్తవడానికి వారం రోజులుండగానే అనరాక్? ఈ డేటాను ప్రకటించింది. అయితే, డేటా ముందుగా ఎందుకు రిలీజ్? చేసిందో మాత్రం అనరాక్? వెల్లడించలేదు. సాధారణంగా క్వార్టర్? ముగిశాక ప్రాప్?టైగర్?, నైట్? ఫ్రాంక్? ఇండియా, ప్రాప్?ఈక్విటీ, జేఎల్?ఎల్? ఇండియాలు తమ డేటాను విడుదల చేస్తున్నాయి. ఏడు మేజర్? సిటీలలోనూ రెసిడెన్షియల్? హౌసింగ్? యూనిట్ల అమ్మకాలపై కరోనా సెకండ్?వేవ్? ఎఫెక్ట్? పడిందని అనరాక్? చైర్మన్? అనుజ్? పురి చెప్పారు. అంతకు ముందు క్వార్టర్?తో పోలిస్తే అమ్మకాలు బాగా తగ్గాయని పేర్కొన్నారు. కిందటేడాది ఏప్రిల్??జూన్? మధ్యలో అమ్మకాలతో పోలిస్తే మాత్రం తాజా క్వార్టర్లో సేల్స్? చాలా మెరుగ్గా ఉన్నాయన్నారు. అంతకు ముందు ఏడాది నేషనల్? లాక్?డౌన్?లాగా ఈ ఏడాది లోకల్? లాక్?డౌన్లు ఎక్కువ ప్రభావం చూపించలేదన్నారు. వ్యాక్సినేషన్? ఊపందుకోవడంతో చాలా రాష్ట్రాలలో రెస్ట్రిక్షన్లు తొలగిపోతున్నాయని, దీంతో ఇండ్ల అమ్మకాలు జులై?సెప్టెంబర్? క్వార్టర్లో మళ్లీ జోరందుకుంటాయని పురి చెప్పారు. గతంలో ఇళ్లు కొన్నవారు ఇప్పుడు పెద్ద ఇళ్లు కావాలనుకుంటున్నారని, మిలినియల్స్? ఇళ్ల కొనుగోళ్లలో చాలా యాక్టివ్?గా ఉంటున్నారని పురి వెల్లడించారు. ఏప్రిల్??జూన్? 2021 క్వార్టర్లో ముంబైలో హౌసింగ్? సేల్స్? ఏకంగా రెండు రెట్లు పెరిగి 7,400 యూనిట్లకు చేరాయి. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో ఈ అమ్మకాలు 3,620 యూనిట్లే. పుణెలో తాజా క్వార్టర్లో అమ్మకాలు 3,790 యూనిట్లు.

# మీకు 'హై బిపి' సమస్య ఉందా? ఈ రసం బిపి నార్మల్ గా ఉండటానికి త్రాగాలి ...



నేడు అధిక రక్తపోటు అత్యంత సాధారణ జీవనశైలి వ్యాధులలో ఒకటిగా మారింది. అధిక రక్తపోటు సాధారణంగా వృద్ధులను ప్రభావితం చేస్తుంది. కానీ ఇప్పుడు యువతలో కూడా సమస్య పెరిగింది. ఈ పరిస్థితికి శాశ్వత పరిష్కారం లేనప్పటికీ, అధిక రక్తపోటు సమస్యను ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల ద్వారా నిర్వహించవచ్చు.ధమనుల గోడలకు వ్యతిరేకంగా రక్తం యొక్క శక్తి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు రక్తపోటు. ఫలితంగా రక్తప్రవాహంలో ప్రతిష్టంభన ఏర్పడి రక్త నాళాలపై ఎక్కువ ఒత్తిడి తెస్తుంది. ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, ఈ పరిస్థితి స్ట్రోక్‌కు కూడా దారితీస్తుంది. అందుకే అధిక రక్తపోటు ఉన్నవారు దీన్ని నిర్వహించడానికి వైద్యుడిని సంప్రదించాలి. అదే సమయంలో మీరు తినే ఆహారాలలో చిన్న మార్పులు చేయడం ద్వారా ఈ పరిస్థితిని బాగా నిర్వహించవచ్చు.పండ్లు మరియు కూరగాయలు అధిక రక్తపోటు సమస్యను నిర్వహించడానికి ఆహారంలో పండ్లు మరియు కూరగాయలు బాగా సహాయపడతాయి. సరైన నిపుణుడిని కలుసుకుని, ఏ ఆహారాలు తినడానికి ఉత్తమం అని అతనితో చర్చించిన తర్వాత మీరు ఆ ఆహారాలు తినాలి. ఉదాహరణకు, గుండెకు మంచి ఆహారాలలో టమోటాలు ఒకటి. యుఎస్‌డిఎ డేటా ప్రకారం, ఒక 100-గ్రాముల టమోటాలో 237 మి.గ్రా పొటాషియం ఉంది, ఇది సోడియం యొక్క చెడు ప్రభావాలను ఎదుర్కోవటానికి సహాయపడుతుంది.సోడియం తగ్గించడం చాలా అవసరంఅధిక రక్తపోటు ఉన్నవారు వారి సోడియం తీసుకోవడం తగ్గించమని సలహా ఇస్తారు, ఎందుకంటే టమోటాల మూత్రవిసర్జన లక్షణాలు శరీరానికి మూత్రం ద్వారా అధిక సోడియం విసర్జించడానికి అనుమతిస్తాయి. టొమాటో వంటగదిలో ఉపయోగించే ఒక సాధారణ కూరగాయ. మనం ఉడికించే ప్రతి వంటకంలోనూ ఇది ప్రధాన పదార్థంగా ఉపయోగించబడుతుంది.టమోటా రసం ఉత్తమం అయితే, మీరు టమోటా యొక్క పూర్తి రుచిని పొందాలనుకుంటే, దానిని తినడానికి ఉత్తమ మార్గం టమోటాను రసం రూపంలో తాగడం. టమోటా ఏ విధంగానూ ఉ డికించనందున, దాని పోషక విలువలు అలాగే ఉంచబడతాయి మరియు శరీరానికి పూర్తి పోషకాలు లభిస్తాయి.క్యారెట్లు టమోటాల పక్కన, క్యారెట్లు అధిక రక్తపోటును నిర్వహించడానికి సహాయపడే ఆహార పదార్థం. మనలో చాలా మంది ఇది కళ్ళు మరియు చర్మానికి మాత్రమే మంచిదని భావించేవారు. కానీ క్యారెట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు విటమిన్ కె 1 ఈ క్యారెట్‌ను రసం రూపంలో తినేటప్పుడు, దాని పూర్తి పోషకాలు శరీరానికి లభిస్తాయి.అధిక రక్తపోటు సమస్యను నియంత్రించడంలో సహాయపడటానికి క్యారెట్లు మరియు టమోటాలు రెండింటినీ ఎలా రసం చేయాలో ఇప్పుడు చూద్దాం.రసం తయారీకి కావలసినవి:రసం తయారీకి కావలసినవి:టమోటా - 1 (చిన్న ముక్కలుగా తరిగినవి) క్యారెట్లు - 1 (చిన్న ముక్కలుగా తరిగినవి) పుదీనా ఆకులు - 6-7 అల్లం - 1/2 స్పూన్ (పొడి ముక్కలుగా తరిగి) నిమ్మ - సగం (రసం తీసుకోండి)తయారీ చేయు విధానం: మొదట టొమాటో, క్యారెట్, అల్లం, పుదీనా ఆకులను బ్లెండర్‌లో వేసి బాగా రుబ్బుకోవాలి.

# విజేత ముల్తాన్ సుల్తాన్స్

అబుదాబి: అబుదాబి వేదికగా జరిగిన పాకిస్తాన్ సూపర్‌లీగ్(పీఎస్ఎల్-6) టైటిల్‌ను ముల్తాన్ సుల్తాన్స్ చేజెక్కించుకుంది. పెషావర్ జాల్మితో జరిగిన ఫైనల్లో ముల్తాన్ సుల్తాన్స్ 47 పరుగులతో విజయం సాధించి తొలిసారి పీఎస్ఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ముల్తాన్ సుల్తాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోరు చేసింది. కాగా మ్యాచ్‌లో రెండుసార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న మక్సూద్ 35 బంతుల్లో 65 పరుగులు నాటౌట్‌గా నిలిచి విజయంలో కీలకపాత్ర పోషించాడు. అతనికి రోసో 50 పరుగులతో ఆకట్టుకోగా.. మసూద్ 37, రిజ్వాన్ 30 పరుగులతో సహకరించారు.అనంతరం భారీ విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పెషావర్ జాల్మి ఏదశలోనూ ఆకట్టుకోలేకపోయింది. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులకు ఆలౌట్ అయింది. ఇమ్రాన్ తాహిర్ 3 వికెట్లతో ఆకట్టుకున్నాడు. పెషావర్ బ్యాటింగ్‌లో షోయబ్ మాలిక్ 48 పరుగలతో రాణించగా.. మిగతావారు పెద్దగా ఆకట్టుకోలేదు. ఇక మక్సూద్.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను ఎగురేసుకుపోవడం విశేషం. గత నవంబర్‌లో కరోనా కారణంగా అర్ధంతరంగా రద్దు చేసిన పీఎస్ఎల్-6ను అబుదాబి వేదికగా రీషెడ్యూల్ చేసి మ్యాచ్‌లను నిర్వహించిన సంగతి తెలిసిందే.

# షారూక్ ఖాన్ తో ఆర్. ఆర్. ఆర్ బ్యూటీ బిగ్ డీల్



హీరోలే నిర్మాతలు.. స్టార్ హీరోలతో కలిసి హీరోయిన్లు కూడా సినిమాలు తీస్తున్నారు. ఈ ట్రెండ్ బాలీవుడ్ లో చాలా కాలంగా ఉంది. క్రేజీ హీరో క్రేజీ హీరోయిన్ కలిసి సొంతంగా ఒక బిజినెస్ వెంచర్ నో బ్యానర్ నో ప్రారంభించి సినిమాలు నిర్మిస్తూ సక్సెస్ సాధిస్తున్న సందర్భాలున్నాయి. ఇంతకుముందు జూహీచావ్లాతో కలిసి కింగ్ ఖాన్ షారూక్ సినిమాలు నిర్మించేవారు. అతడితో చాలామంది కలిసి భాగస్వామ్యంలో సినిమాలు నిర్మిస్తుంటారు. ఇప్పుడు ఆర్.ఆర్.ఆర్ బ్యూటీ ఆలియా వంతు. ఈ అమ్మడు కూడా సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించి షారూక్ నిర్మాణ సంస్థతో భాగస్వామ్యంలో సినిమాల్ని నిర్మిస్తోంది. ఖాన్ తో భట్స్ అలయెన్స్ గా దీనిని భావించవచ్చు. ఓ వైపు ఆర్.ఆర్.ఆర్- గంగూబాయి కతియావాడి - బ్రహ్మాస్త్రా షూటింగ్ లను పూర్తి చేయాల్సి ఉండగా ఆలియా నిర్మాతగా ఈ కొత్త ప్రాజెక్టును ప్రకటించడం ఆసక్తిగా మారింది.నటిగా పెండింగ్ సినిమాలకు కాల్షీట్లు కేటాయిస్తూనే.. అటు నిర్మాతగానూ బిజీ అయ్యేందుకు ఆలియా సిద్ధమవుతోంది. అలియా తన తొలి నిర్మాణమైన 'డార్లింగ్స్'లో తాను నటించే పాత్రకు సన్నాహాలు ప్రారంభించింది. ఈ చిత్రాన్ని బాలీవుడ్ సూపర్ స్టార్ షారూఖ్ ఖాన్ రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్మెంట్- అలియా ఎటర్నల్ సన్ షైన్ ప్రొడక్షన్స్ సంయుక్త సహకారంతో నిర్మిస్తున్నాయి.డార్లింగ్స్ కథాంశం ఆసక్తికరంగా ఉంటుందట. ముంబైలోని సాంప్రదాయిక దిగువ మధ్యతరగతి వెతల కథల్ని ఈ సినిమాలో ఆవిష్కరించనున్నారు. ఇది డార్క్ కామెడీ జానర్ అని తెలిసింది. ఇందులో ఆలియా ఓ కీలక పాత్రను పోషించనున్నారు. జాస్మీత్ కె రీన్ దర్శకత్వం వహిస్తున్నారు. షెఫాలి షా- విజయ్ వర్మ - రోషన్ మాథ్యూ తదితరులు నటిస్తున్నారు. ఇంతకుముందు గల్లీబోయ్స్ లో ఆలియా మధ్యతరగతి ముస్లిమ్ యువతిగా ర్యాపర్ రణవీర్ ని ప్రేమించే వీర ప్రేమికురాలిగా అద్భుతంగా నటించిన సంగతి తెలిసిందే.

# ఆకట్టుకుంటున్న 'వద్దురా సోదరా' ఫస్ట్ లుక్ - మోషన్ పోస్టర్..!




'మన్మథుడు' సినిమాలోని 'వద్దురా సోదరా..' సాంగ్ ఎంతటి హిట్ అయిందో తెలిసిందే. ఇప్పుడు ఆ సాంగ్ లోని "వద్దురా సోదరా" అనే టైటిల్ తో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో కన్నడ హీరో రిషి తెలుగులో ఎంట్రీ ఇస్తున్నాడు. ఇందులో ధన్య బాలకృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇస్లాహుద్దీన్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఓ వినూత్న ప్రేమకథతో తెలుగు కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తాజాగా "వద్దురా సోదరా" సినిమా ఫస్ట్ లుక్ - మోషన్ పోస్టర్ ను చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది.'మీరు తీపి రుచిని మరచిపోయినప్పుడు.. చేదు తీపి అవుతుంది. ఇది తీపి చేదు కలబోసిన సినిమా' అంటూ విడుదల చేసిన "వద్దురా సోదరా" మోషన్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఇది ప్రేయసికి దూరమైన ఓ ప్రేమికుడు తన బాధను వ్యక్తం చేసే వాయిస్ ఓవర్ తో ప్రారంభమైంది. "నా గర్ల్ ఫ్రెండ్ తనకు ఇష్టంలేని వాడిని పెళ్లి చేసుకున్నప్పుడు నేను లేకుండా తను ఎప్పుడూ సంతోషంగా ఉ ండలేనని చెప్పింది. అప్పటి నుంచి నేను కూడా సంతోషంగా ఉండటం మానేశాను. కానీ ఇప్పుడు ఒక సంతోషపు ముసుగు వేసుకుని బ్రతుకుతున్నాను. పైకి సంతోషంగా లోపల బాధతో మిగిలిపోయాను" అని చెబుతూ ముగించారు.అలానే ఫస్ట్ లుక్ పోస్టర్ లో చేతికి బాక్సింగ్ గ్లౌజ్ తొడుక్కొని ఉన్న హీరో రిషి ఒక కుర్చీకి బంధించబడి ఉన్నాడు. అతనికి షాక్ ట్రీట్మెంట్ ఇస్తున్నా నవ్వుతూ ఉండటానికి రీజన్ ఏంటో సినిమాలో చూడాలి. "వద్దురా సోదరా" చిత్రాన్ని స్వేచ్ఛా క్రియేషన్స్ మరియు స్టార్ ఫాబ్ ప్రొడక్షన్స్ పతాకాలపై ధీరజ్ మొగిలినేని - అమ్రేజ్ సూర్యవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నాగభూషణ - గ్రీష్మ శ్రీధర్ - మహదేవ్ ప్రసాద్ - భవానీ ప్రకాష్ - అపూర్వ ఎస్ భరద్వాజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విష్ణు ప్రసాద్ - దిలీప్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి గురుస్వామి ఎడిటింగ్ చేస్తున్నారు. ప్రసన్న శివరామన్ సంగీతం సమకూరుస్తున్నారు.

# మెగాస్టార్ 'ఎలివేషన్స్'లో ఏమాత్రం లోటు ఉండదట!



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి లేటెస్ట్ మూవీ ఆచార్య పై రోజురోజుకి అంచనాలు భారీగా పెంచుతున్నారు మేకర్స్. ఈ సినిమాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తుండగా మాట్నీ ఎంటర్టైన్మెంట్ - కొణిదెల ప్రొడక్షన్స్ వారు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్ర షూటింగ్ చివరిదశకు చేరుకుంది. వచ్చే నెలలోనే కొత్త షెడ్యూల్ ప్రారంభిస్తారని టాక్. అయితే సామాజిక అంశాలతో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి సినిమాలు రూపొందించడంలో డైరెక్టర్ కొరటాల దిట్ట అని ఇదివరకే ప్రూవ్ చేసుకున్నాడు. ఇప్పుడు ఆచార్య కూడా అలాగే ఉండబోతుందట.అయితే తాజాగా ఆచార్య సినిమా గురించి ఆసక్తికరమైన విషయం ప్రచారంలో ఉంది. ఈ సినిమాలో మెగాస్టార్ పాత్ర చాలా స్ట్రాంగ్ గా ఉంటుందని ఆల్రెడీ టీజర్ చూస్తే అర్థమవుతుంది. చిరు పాత్రలో ముఖ్యంగా హీరో ఎలివేషన్స్ థియేటర్లలో విజిల్స్ వేయిస్తాయని తెలుస్తుంది. ఆ రేంజ్ లో మెగాస్టార్ ను కాప్చర్ చేస్తున్నాడు దర్శకుడు. ఇక ఈ సినిమాలో చిరు ఎండోమెంట్ అధికారి క్యారెక్టర్ సీరియస్ గా సాగుతూనే ఎమోషనల్ టచ్ ఉంటుందని తెలుస్తుంది. అంతలా ట్విస్టులు.. హీరోయిజం..పోరాట ఘట్టాలు.. ఇలా అన్నీ అంశాలు మేళవించినట్లు ఇదివరకే కొరటాల బయటపెట్టాడు. చిరు కోసం బాగా ఎమోషన్స్ తో కూడిన స్ట్రాంగ్ డైలాగ్స్ యాక్షన్ సన్నివేశాలు చాలా ఉన్నాయని తెలిపాడు.అయితే ఈ సినిమాలో రాంచరణ్.. పూజాహెగ్డే లతో పాటు సీనియర్ హీరోయిన్ సంగీత కూడా కీలకపాత్రలో కనిపించనుందని వార్తలొస్తున్నాయి. ఆమె పాత్రకు సంబంధించి దేవాలయంలో ఓ నర్తకిగా నటిస్తుందని టాక్. కాజల్ అగర్వాల్ హీరోయిన్ ఈ సినిమాలో చిరు సరసన నటిస్తోంది. మొత్తానికి ఈ సినిమాలో మెగా అభిమానులు పవర్ఫుల్ చిరంజీవిని చూస్తారని అర్థమవుతుంది. సినిమా ఆలస్యం అవుతున్నా కొద్దీ ఫ్యాన్స్ లో అంచనాలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. దాదాపు పన్నెండేళ్ల తర్వాత మణిశర్మ చిరు సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా అనంతరం మెగాస్టార్ మలయాళం లూసిఫర్ రీమేక్ లో నటించనున్నాడు

# ప్రేమ గువ్వలు గేమాడుకుంటే మధ్యలో వీళ్లెందుకు..!

దాదాపు నాలుగేళ్లుగా ఆ ఇద్దరూ కలిసే ఏం చేసినా.. విందు వినోదాలు విహార యాత్రలు .. ఫ్యామిలీ బ్రంచ్ లు .. జిమ్ యోగా సెషన్లు.. ప్రతిదీ కలిసే.. విడివిడిగా ఏదీ లేదు. కలిసే ఉంటారు.. కానీ మేం విడిపోయాం అని చెబుతారు. కుటుంబంలో కలతలొచ్చాయని ప్రచారం చేస్తారు.. కానీ ఏదీ నిజం కాదని సోషల్ మీడియా సమావేశాలు హగ్గింగులు ప్రాక్టీస్ సెషన్లు చెబుతుంటాయి.గొడవలొస్తాయి.. కొట్టుకుంటారు.. విడిపోతారు.. తిరిగి కలుసుకుంటారు.. ఇదీ ఆ ఇద్దరి వరుస. ఇంత క్లారిటీగా ఇన్ని జరుగుతుంటే ఆ ఇద్దరినీ ప్రేమ పక్షులు అని పిలిస్తే తప్పేంటి? అనేదే కొందరి సందేహం. ఇక సండే ఫండే అంటూ ఈ జంట చిలిపి ఆటలు కూడా ఇప్పుడు అంతర్జాలంలో హాట్



హాట్ గా వైరల్ అయిపోతున్నాయి.ప్రియుడు కాదు బోయ్ ఫ్రెండ్ అని చెప్పుకుంటున్న దిశా పటానీతో టైగర్ కలయికేమిటో.. అది కూడా ఆట కోసం.. అబ్బో చాలా లవ్ లీ గేమ్స్ ఆడుతున్నారు! అంటూ అభిమానులు కొంటెగా కామెంట్లు రువ్వుతున్నారు. అలా ఫుట్ బాల్ గ్రౌండ్ లో ఫన్ డే ఎంజాయ్ మెంట్ బావుందిలే అంటూ పొగిడేస్తున్నారు. దిశా-టైగర్ జంటతో పాటే అర్జున్ కపూర్ - రణబీర్ కపూర్ కూడా ఈ సండే ఫండే గేమ్స్ లో చేరారు. అయినా ప్రేమ గువ్వలు ఆటాడుకుంటే ఆ ఇద్దరూ ఎందుకు? అన్నదే ఇప్పుడు అందరి సందేహం!!




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190